SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. B. No. 506 FOUNDER DESODDHARAKA K. NAGESWARA RAO సంపుటం 54, సంచిక 321

విజయవాడ, శుక్రవారం 23—2—1968 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు : 12 పైసలు

రాజా స్నో
అద్భుతమైన తేజస్సు నిచ్చును

కె. వోర్ గారి
ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

నిరుద్యోగులైన ఇంజనీర్లకు ఉపాధి కల్పనకై ప్రభుత్వ చర్యలు

పథకాలు తయారు చేయాలని చీఫ్ ఇంజనీర్లకు ఉత్తర్వు

ముఖ్యమంత్రి ప్రకటన: సిబ్బంది సంఘాల సూచనపై చేసిన నిర్ణయాలు వివరణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాదు, ఫిబ్రవరి 22 :

ఉద్యోగాలుపోయిన 10,440 మంది ఇంజనీరింగ్ సిబ్బందిలో వీలైనంత ఎక్కువ మందికి ఉపాధి కల్పించడానికి చర్యలు తీసుకొనగలిగేందుకు ఈ నెలాఖరులోగా, ఎథకాలను రూపొందించి, లక్ష్యాలు నిర్ణయించి తనకు పంపవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ ఇంజనీర్లను కోరింది.

ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి ఈవేళ శాసనసభలో ఈ విషయం వెల్లడించారు. ఇటీవల ఉద్యోగాలనుంచి తొలగించబడిన వేలాది ఇంజనీరింగు సిబ్బందిసమస్యపై పలువురు సభ్యులు ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి ఆయన ప్రత్యుత్తరమిచ్చారు.

రాష్ట్రంలోని ఇంజనీరింగు సిబ్బంది సంఘాలు ఈ నెల మొదటి వారంలో సమిష్టిగా చేసిన వినతి సూచనలను పరిశీలించిన అనంతరం ప్రభుత్వం తీసుకున్న అనేక నిర్ణయాలను ముఖ్యమంత్రి ప్రకటించారు.

కొన్ని నిర్ణయాలు, ఆందోళన జరుపుతున్న ఇంజనీరింగ విద్యార్థుల కోరికలను నెరవేర్చే లక్ష్యంతోజరిగినవి. ఇంజనీరింగులో డిప్లొమా కలవారికి అప్రెంటిస్‌షిప్ చట్టం వర్తింపజేసేవిషయం ఆలోచించేందుకు, విద్య, పరిశ్రమలశాఖల కార్యదర్శులతోనూ, సాంకేతిక విద్య, పరిశ్రమల శాఖల డైరెక్టర్లతోనూ, ఒక సంఘాన్ని ఏర్పాటుచేయాలన్నది ఈ నిర్ణయాలలో ఒకటని ముఖ్యమంత్రి చెప్పారు. శిక్షణ పొందిన అప్రెంటిస్‌లకు ప్రాధాన్యం ఇచ్చే నిమిత్తం నిబంధనలను సవరించడం జరుగుతుందని కూడా ఆయన తెల్పారు.

వచ్చే విద్యాసంవత్సరంనుంచి రాష్ట్రంలోని ఇంజనీరింగ్‌కళాశాలలలోనూ,పాలిటెక్నిక్‌లలోను చేర్చుకునే విద్యార్థుల సంఖ్యను కచ్చితంగా పరిమితం చేయాలన్నది ప్రభుత్వం తీసుకున్న మరొక ముఖ్యమైన నిర్ణయం.

నిరుద్యోగులైన సిబ్బందికి ఉద్యోగావకాశాలను అన్వేషించేందుకురాష్ట్రంలోని కేంద్రప్రభుత్వ సంస్థలతో తక్షణం చర్చలుజరపాలని ప్రభుత్వం నిర్ణయించుకున్నదని చిన్న నీటిపారుదలశాఖా మంత్రి శ్రీ జీలం సిద్దారెడ్డి అంతకుముందు ఒక స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఈనెల 29వ తేదీలో ఉద్యోగాలు అంతమయ్యే మండలైన సిబ్బందికి మార్చి 31వ

(మిగతా 4 వ పేజీలో)

యు. పి. లో కాంగ్రెస్ పాలన?

లక్నో, ఫిబ్రవరి 22 : ఉత్తరప్రదేశ్ విధానసభ ప్రతిపక్షనాయకుడు శ్రీ సి. బి. గుప్తా నేటిసదయం గవర్నర్ డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిని కలుసుకున్నారు.

విధానసభలో కాంగ్రెసుకు మెజారిటీ వున్నందున, కాంగ్రెసుప్రభుత్వం యేర్పాటు చేసేస్థితిలో వున్నదని ఆయన గవర్నర్‌కు చెప్పినట్టు తెలుస్తున్నది.

సైగాన్, ఫిబ్రవరి 22: అమెరికన్ యుద్ధ విమానాలు మొదటిసారిగా ఉత్తర వియత్నాం రాజధాని హనోయ్ రేడియో కేంద్రం పై దాడి చేశాయని ఇవాళ అమెరికన్ సైనిక కార్యాలయం ప్రకటించింది.

రేషనింగ్ తొలగింపు

ప్రభుత్వం ఆలోచన : వి. బి. రాజు ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 22: హైదరాబాదు సికింద్రాబాద్ జంటనగరాలలోను విశాఖపట్నంలోను రేషనింగ్‌ను సడలించే విషయాన్ని గురించి ప్రభుత్వం నిజంగానే ఆలోచిస్తున్నదని రెవిన్యూ, పౌర సప్లయి శాఖామంత్రి శ్రీ వి.బి. రాజు నేడు రాష్ట్ర శాసనసభలో చెప్పారు.

రాష్ట్రంలో రేషనింగ్‌ను ఎత్తివేసే విషయాన్ని గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా అని ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ రాజు పై విషయాన్ని తెలియజేశారు.

తుది నిర్ణయం ఇంకా తీసుకోకపోయినప్పటికీ, రాష్ట్రంలో బియ్యం సప్లయి పరిస్థితి మెరుగుపడిన దృష్ట్యా రేషనింగ్ తొలగింపును గురించి ఆలోచన జరుగుతున్నదనీ అన్నారు.

ఖచ్చితమైన నిర్ణయానికి వచ్చినప్పుడు సభవారికి తెలియజేయగలమన్నారు.

—:o:—

వాషింగ్టన్, ఫిబ్రవరి 22: వాషింగ్టన్‌లో సోవియెట్ రాయబార కార్యాలయంవద్ద బాంబు పేలిన సంఘటనలో అనుమానించబడుతున్న ఒక వ్యక్తి కోసం పోలీసులు, ఎఫ్. బి. ఐ. శాఖ అధికారులు నేడు తీవ్రంగా గాలిస్తున్నారు.

స్వతంత్ర తమిళనాడు పతాకం

కోయంబత్తూరు, ఫిబ్రవరి 22: స్వతంత్ర తమిళనాడుకోసం కొనసాగుతున్న ఆందోళన నాలుగవ ఘట్టంగా, వ్యవసాయ కళాశాల చివరి సంవత్సరం విద్యార్థి, తమిళనాడు విద్యార్థుల హిందీవ్యతిరేక ఆందోళన మండలి సమావేశకర్త అయిన శ్రీ ఆర్. రామస్వామి ఈ ఉదయం ఇక్కడ "స్వతంత్ర తమిళనాడు ఉద్యమ పతాకాన్ని" ఎగురవేశారు.

నుమారు వెయ్యి మంది విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

పతాకం దీర్ఘ చతురస్రాకారంలో తెల్లని వస్త్రంతో తయారు చేయబడింది. దాని పై "తమిజగం"(తమిళనాడు)అని తమిళ లిపిలో పెద్ద అక్షరాలు ఎర్ర రంగులో వ్రాయబడి ఉన్నాయి.

పతాకావిష్కరణానంతరం, వ్యవసాయ కళాశాలకు చెందిన 25 మంది విద్యార్థులు "సావధానంగా" నిలబడి దానికి అభివాదం చేశారు. స్టేడియంలో టపాకాయలు పేల్చారు: సుప్రసిద్ధ తమిళ కవి భారతి రచించిన తమిళజాతీయ గీతాన్ని కొంత మంది బాలురు గానం చేశారు.

పతాకాన్ని ఈ సాయంత్రం వరకు కాపాడేందుకు, ఆందోళన మండలి కొంత మంది విద్యార్థులను అక్కడ ఉంచింది.

ఈ కార్యక్రమం కొనసాగినప్పుడు పోలీసులు ఆ పార్కులో లేరు.

పార్కులో ఉన్నవారికి విద్యార్థులు మిఠాయికూడా పంచిపెట్టారు.

ఆవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూచేందుకు పట్టణమంతటా సాయుధ పోలీసు బందోబస్తు జరిగింది.

తమిళనాడు హిందీ వ్యతిరేక ఆందోళన మండలి ఆదేశాన్ని అనుసరించి, నిన్న కోడు మూడిలో విద్యార్థులు రాజ్యాంగంలోని 17 వ విభాగాన్ని తగులబెట్టారని కూడా అధికార రీత్యా తెలిసింది.

దేశ ప్రతిష్టకు భంగం కలిగించే చర్యల నిరోధక చట్టంలోని 5 వ సెక్షన్ క్రింద ఆ విద్యార్థులపై కేసులు పెట్టబడినట్లు కూడా తెలిసింది.

అణ్వస్త్రదాడికి జాన్సన్ యత్నం

అమెరికా అణుశాస్త్రజ్ఞుల విమర్శ

న్యూయార్క్, ఫిబ్రవరి 22 : అమెరికా ప్రభుత్వం ప్రపంచాన్ని మూడవప్రపంచ యుద్ధపుటంచులకు ఈడ్చుతున్నదని అమెరికా భౌతికశాస్త్రవేత్తలబృందం నిన్న ఇక్కడ జరిపిన పత్రికాగోష్ఠిలో విమర్శించింది.

వియత్నాంపై అణ్వస్త్రదాడి జరపడానికి కేసస్ స్థావరంలో చిక్కుకున్న అమెరికాసైనికదళాలను అభ్యర్థుడు జాన్సన్ ఒక సాకుగా చెప్పజూస్తున్నారని ఈ శాస్త్రజ్ఞులువిమర్శించారు.

ఈ పత్రికాగోష్ఠికి అమెరికాలోని ప్రముఖ శాస్త్రజ్ఞులు, విద్యావేత్తలు, మతాధికారులు, యుద్ధవ్యతిరేకసంస్థల నాయకులు హాజరైనారు.

వియత్నాములో ఇటీవల జరుగుతున్న వినాశకరమైన యుద్ధ సంఘటనలు అణ్వస్త్ర యుద్ధం వాస్తవరూపం ధరించడానికి చేరువకు తెస్తున్నవని శాస్త్రజ్ఞులు హెచ్చరించారు.

ఆంధ్రలో రాష్ట్రపతి పాలన!

కాంగ్రెస్ శాసనసభ్యుని కోరిక

హైదరాబాదు, ఫిబ్రవరి 22 : ఆంధ్రలో రాష్ట్రపతిపాలన విధించాలని రాష్ట్రశాసనసభలో ఒక కాంగ్రెస్ సభ్యుడు కోరారు.

క్షామపీడితమైన రాయలసీమను గురించి మాట్లాడుతూ, "ప్రజలకు సహాయం చేయడానికికూడా డబ్బులేకపోతే ఈ శాసనసభ ఎందుకు? రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టి, కేంద్రంచే బాధ్యతలను స్వీకరించనివ్వండం మంచిది" అని ఆయన నిరాశగా అన్నారు.

(యు. ఎన్. ఐ.

అన్ని పార్టీలతో చర్చకు సంసిద్ధత

భాషా సమస్యపై రాజ్యసభలో ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22 :

ప్రస్తుతం నెలకొనివున్న వుద్రిక్త వాతావరణం చల్లబడిన తరువాత భాషా సమస్యపై చర్చలు జరుపటానికి ఉత్తరాది దక్షిణాది ప్రాంతాలలోని వివిధ పార్టీల నాయకులను ప్రభుత్వం అహ్వానించగలదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడు రాజ్యసభలో పేర్కొన్నారు.

ఏవైనప్పటికీ దేశ సమైక్యతను నిలబెట్టటానికి త్రిభాషా సూత్రం ఒక్కటే మార్గమని ప్రధాని పునరుద్ఘాటించారు.

రాష్ట్రపతి ప్రసంగంపై నాలుగురోజులపాటు జరిగిన చర్చకు శ్రీమతి గాంధి సమాధానం చెబుతూ 40 ని ము షా ల సేపు గంభీరోపన్యాసం చేశారు. దేశం చిన్నాభిన్నం కావాలని కోరుకొంటేతప్ప రెండు భాషలలో అవి ఏ రెండు భాషలైనాసరే మనం వ్యవహారాలను నడుపుకొనలేము అని ప్రధాని అన్నారు.

తీర్మానానికి రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—రాష్ట్రపతి ప్రసంగానికి కృతజ్ఞతలు తెలిపే తీర్మానాన్ని రాజ్యసభ నేడు 90—4 వోట్లతో ఆమోదించింది.

ఎస్. ఎస్. పి. సభ్యులు తీర్మానానికి వ్యతిరేకంగా వోటు చేశారు.

ప్రతిపక్షాలవారు తీసుకొని వచ్చిన 96 వ అంశం వోటుమాటద్వారా తిరస్కరించారు.

ఎక్సైజు సుంకం విధింపు అధికారం

రాష్ట్రం చేపట్టాలని అసెంబ్లీలో కాంగ్రెస్ సభ్యుడు ప్రగడకోటయ్య విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 22 :

పంచదార, పొగాకు, సిమెంట్, మిరపకాయలు మొదలైన వాటిపై ఎక్సైజు పన్ను విధింపు అధికారాన్ని కేంద్ర ప్రభుత్వ పరిధినుంచి తప్పించి, రాష్ట్ర ప్రభుత్వం దత్తంచేసుకోవాలని, నేడు రాష్ట్ర శాసనసభలో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్య వాదించారు.

బడ్జెట్‌పై మూడవనాటి చర్చలో పాల్గొంటు, ఎక్సైజు సుంకంవలన సుమారు వందకోట్ల రూపాయలు ఆదాయం వున్నదని, ఈ మొత్తాన్ని రాష్ట్రం రాబట్టు కొనగలిగితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని ఆయన సూచించారు. ఈ పన్ను విధింపు ఖర్చును రాష్ట్రం హస్తగతం చేసుకోవడానికి అవసరమయితే రాజ్యాంగాన్ని కూడా సవరింపజేయడానికి రాష్ట్ర నాయకులు వత్తిడి తేవాలని ఆయన అన్నారు.

అధ్యక్ష స్థానంలో ఉన్న సభాపతి శ్రీ వారు దేవ నాయక్ వున్నారు.

కేంద్రం రాష్ట్ర ప్రణాళిక కొరకు ఈ సంవత్సరం పెద్ద ఆర్థిక సహాయం చేసే సూచనలు కనిపించడంలేదుగనుక 1968—69 వ సంవత్సర రాష్ట్ర ప్రణాళిక అసలు అమలు అవుతుందా అనేటటువంటి అనుమానం ప్రజలలోను, ప్రజా ప్రతినిధులలోను కలుగుతున్నదని శ్రీ కోటయ్య చెప్పారు. "డబ్బు లేక అన్ని కార్యక్రమాలు స్తంభించిపోయి, మనం కేంద్రాన్ని యాచించడానికి వెళ్లే స్థితి పోవాలి" సభ్యుడు అన్నారు.

రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే కొన్ని

(మిగతా 3 వ పేజీలో)



హోమియోపతి
ఇంగ్లీషులోను తెలుగులోను హోమియోపతి వైద్యంపై పోస్టల్ ట్యూషన్ ఇవ్వగలవు. వైద్యంచేయుటకును, ప్రభుత్వపువారి B రిజిస్ట్రేషనును సంపాదించ సందేహము అగుట కొరకు గుండెమిక్కిలి ఉపయోగపడును. వివరములుగల తెలుగు ప్రాస్పెక్టస్‌కొరకు ఈ దిగువ యుత్రమునకు వ్రాయండి.
ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ
6, స్ట్రింగర్సు వీధి, మద్రాసు—1.

స్థిరాస్తి అమ్మకము

నందిగామ తాలూకా, జయంతిగ్రామం తాలూకు సుమారు రు. 40 రాలు శేరి మెంక భూమి విక్రయించబడును. యీ భూమిలో చెరువు కూడ కలదు. పల్లపు సాగు చేసుకొనవచ్చును. వివరములకు: తంగెళ్ల రామారావు, ముక్త్యాల రాజాగారి ఏజంటు, టెలిఫోన్ నెం. 3153, గవర్నరుపేట, విజయవాడ—2

వేలం ప్రకటన

కాకినాడలో తేది 6—3—1968 లగాయితు తేది 10—3—1968వరకు ప్రతిరోజు ఉదయం 8—30 గంటల లగాయితు మధ్యాహ్నం 12—30 గంటలవరకు కాకినాడ కమర్షియల్ రోడ్డులో అనగా ఏటువార బసివిరెడ్డిగారి గోడవున్న వద్ద 17 తొట్టె పడవలు బహిరంగముగా వేలం చేయబడును. కావలసినవారు వచ్చి వేలం పాడుకొనవచ్చును. పాట షరతులు యితర వివరములు కావలసినవారు ఈ దిగువ ఎడ్రసునకు వ్రాసిన వివరములు యావత్తు పంపబడును. లేదా ఈ దిగువ ఎడ్రసు వారిని కలుసుకొని స్వయముగా వివరములు తెలుసుకొనవచ్చును — పుట్టా వెంకటరమణమూర్తి, నున్నవారివీధి, జగన్నాథపురం, కాకినాడ—2.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

నెం1/DYF/BZA/1968తే30.1.68

నవరణ నెం. 1

విషయము :— విజయవాడ — డవున్ ట్రాఫిక్ సైడ్ II కు అదనపు యార్డు సౌకర్యములు— ఫైనల్ బాలస్టింగ్ కోసం 50 mm (2") సైజు గట్టి గ్రానైట్ రాతి కంకర సరఫరా.

ఇందుకు సంబంధించిన వారందరికి తెలియచ్చునదేమనగా పై టెండరునోటీసుకు సంబంధించిన పని పూర్తిచేయు కాలపరిమితి, టెండరు ఫారములు జారీచేయు ఆఖరు తేదీ, ధరవతు సొమ్ము చెల్లించు తేదీ టెండర్లు తెరచుతేదీలు ఈ క్రింది విధముగా మార్పు చేయడమైనది.

1. పని పూర్తి చేయవలసిన కాలము: 9 నెలలు.
2. టెండరు ఫారములు జారీకి ఆఖరు తేదీ: 4—3—1968 మ. 3.00 గం. వరకు
3. ధరావత్తు డిపాజిటు చేయుటకుఆఖరు తేదీ: 5—3—1968 మ.12.00గం.వరకు
4. టెండర్లు స్వీకరించు తేదీ, సమయము: 6—3—1968 మ. 3.00 గం.
5. టెండర్లు తెరచు తేదీ, కాలము: 6—3—1968 మ. 3.30 గం.

ఇతర షరతులు, సంబంధనలతో మార్పులేక యుండును.

డివిజనల్ ఇంజినీర్,
(కన్‌స్ట్రక్షన్) విజయవాడ.

టెండరు నోటీసు

"సి. ఎ. బేగంపేటవద్ద 'ఏ' వన్ మరియు 'టాస్క్ ట్రాక్' నిర్మాణము— సికింద్రాబాదు రైల్వే గూడ్సు యార్డునుండి సి. ఎ. బేగంపేట వద్దగల సెంట్రల్ పి. డబ్ల్యు. డి స్టోర్సుకు సిమెంటు రవాణా" నిమిత్తమై భారత అభ్యర్థుల్ని తరపున సీలువేసిన టెండర్లు సి. పి. డబ్ల్యు. డి. చే అనుమతి పొందిన కంట్రాక్టర్లనుండియు మరియు అదే తరగతికి చెందిన ఎం. ఇ. ఎస్./ సైనేస్ / రైల్వేల కంట్రాక్టర్లనుండియు ది ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, మద్రాసు సెంట్రల్ డివిజన్ (నార్త్), 1 వ అంతస్తు, బ్లాకు I శాస్త్రి భవన్ నెం. 35, వాడ్డాన్ రోడ్, మద్రాసు—6 వారిచే సీలువేసిన టెండర్లు 4—3—1968 తేదీ మ. 3—00 గంటల వరకు స్వీకరించబడును.

అంచనా ఖరీదు:— 45, 155/—

టెండర్లు డివిజనల్ ఆఫీసునందు అదే రోజు మ. 3—15 గంటలకు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మద్రాసు సెంట్రల్ డివిజన్ (నార్త్) సెంట్రల్ పి. డబ్ల్యు. డి. మద్రాసు—6 వారిచే తెరువబడును.

ధరావత్తు సొమ్ము, రు. 1129/— ఎనుక్రెడిట్ / స్టేట్ / రిజర్వు బ్యాంకునందు చెల్లించి, తెలానా రసీదును టెండరుకు జత పర్చవలెను. లేదా రిజర్వు బ్యాంకుచే పూచీ యివ్వబడిన షెడ్యూల్ బ్యాంకునందు డిపాజిట్ అట్‌కాల్ రసీదు'ను టెండరుతోపాటు పంపవలెను.

టెండరుఫారములు తేదీ2—3—1968 మ. 5—00 గంటలవరకు ఖరీదుకు గాను రు. 5/—(ఐదురూపాయలు మాత్రము)లను సేల్సుటాక్సు క్రింద 3% సు చెల్లించి (తిరిగి యివ్వరు) ఈ కార్యాలయమునుంచి గాని లేక అసిస్టెంట్ ఇంజినీర్ వారికి కార్యాలయము, బేగంపేట ఎ. వి. ఎం. నెట్ డివిజన్, సి. పి. డబ్ల్యు. డి., బేగంపేట ఏర్‌పోర్టు, హైదరాబాద్—19 నుండి పొందవచ్చును.

పై విధముగా ధరావత్తు డిపాజిట్చేయని టెండర్లు నిరాకరించబడును.

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్,
మద్రాసు సెంట్రల్ డివిజన్ (నార్త్)
సెంట్రల్ పి. డబ్ల్యు. డి, మద్రాసు—6

భారత ప్రభుత్వము

ఆర్డినెన్సు ఫ్యాక్టరీ సరోజిని ప్రవేశము యిచ్చుటకై జరుపబడు రిక్రూట్‌మెంటు :

భారత నౌకాదళము కోసం క్లాస్ IV ఆర్టిఫిషర్ అప్రెంటిస్‌గా శిక్షణకొనబడుటకై, భారత ప్రభుత్వంచే గుర్తించబడిన సంస్థలో దేని నుండియైన పదవ తరగతి సర్టిఫికేట్/ఎలక్ట్రికల్/రేడియో టెక్నీషియన్/ఆటోమొబైల్ ఇంజనీరింగు డిప్లొమాగాని లేక దానికి సమానమైన అర్హతలుగల పురుషులనుండి దరఖాస్తులు కొరబడుచున్నవి. అభ్యర్థుల పేర్లు ఆఖరున నమోదు చేసికొనుటకు ముందు వారు బొంబాయిలో పరీక్షకు హాజరు కావలెను. ఎన్నుకొనబడినవారికి సదుపాయమీర మూడునెలల శిక్షణలోపలి మొత్తము ఒక ఏడాది కాలం ఏదైన ఒక నేవల్ ఎస్టాబ్లిష్‌మెంటులో శిక్షణ యివ్వబడును. జీతం: శిక్షణ కాలములో నెలకు రు. 132. శిక్షణ సంతృప్తికరమైన పిమ్మట, ఆయన తరువాత చదివిన నెలకు రు. 150కి పెంచబడును. అటుపైన కాలక్రమమున నిర్ణీత పరీక్ష లన్నియు పూర్తియు కొలది జీతం క్రమక్రమముగా నెలకు రు. 287 వరకు పెరుగును. దినికితోడు, నౌకాదళంలోదక్షతనొందినవారు, పొందదగిన కరువుభత్యము నుకియు యితర అలవెన్సులు పొందగలరు.

వయోపరిమితులు: రిక్రూట్‌మెంటు నాటికి అభ్యర్థులు 18 మరియు 22 ఏండ్ల మధ్య వయసు కలిగియుండవలెను.

ఆరోగ్యస్థితి: ఇండియన్ నేవీలో చేర్చుకొనబడుటకు అభ్యర్థికి, శారీరకమున, మానసికంగా ఎక్కువ ఆరోగ్యము పొందియుండుటయే కాక అందివిక్కిలి ఉపయోగపడునది. వివరములుగల తెలుగు ప్రాస్పెక్టస్‌కొరకు ఈ దిగువ యుత్రమునకు వ్రాయండి.

ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ
6, స్ట్రింగర్సు వీధి, మద్రాసు—1.

స్థిరాస్తి అమ్మకము

నందిగామ తాలూకా, జయంతిగ్రామం తాలూకు సుమారు రు. 40 రాలు శేరి మెంక భూమి విక్రయించబడును. యీ భూమిలో చెరువు కూడ కలదు. పల్లపు సాగు చేసుకొనవచ్చును. వివరములకు: తంగెళ్ల రామారావు, ముక్త్యాల రాజాగారి ఏజంటు, టెలిఫోన్ నెం. 3153, గవర్నరుపేట, విజయవాడ—2

వేలం ప్రకటన

కాకినాడలో తేది6—3—1968 లగాయితు తేది 10—3—1968వరకు ప్రతిరోజు ఉదయం 8—30 గంటల లగాయితు మధ్యాహ్నం 12—30 గంటలవరకు కాకినాడ కమర్షియల్ రోడ్డులో అనగా ఏటువార బసివిరెడ్డిగారి గోడవున్న వద్ద 17 తొట్టె పడవలు బహిరంగముగా వేలం చేయబడును. కావలసినవారు వచ్చి వేలం పాడుకొనవచ్చును. పాట షరతులు యితర వివరములు కావలసినవారు ఈ దిగువ ఎడ్రసునకు వ్రాసిన వివరములు యావత్తు పంపబడును. లేదా ఈ దిగువ ఎడ్రసు వారిని కలుసుకొని స్వయముగా వివరములు తెలుసుకొనవచ్చును — పుట్టా వెంకటరమణమూర్తి, నున్నవారివీధి, జగన్నాథపురం, కాకినాడ—2.

భాభా ఆటమిక్ రిసెర్చి సెంటర్

ఈ క్రింద వివరించిన ప్రకారము ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా తరపున వర్క్స్ & స్టోర్సు డివిజన్ అధికారిచే టెండర్లు కోరబడుచున్నవి.

1. BARC/P/MIA/6408 ఆఖరు తేదీ: 25—3—68 పెద్ద వాల్యూముగల ఎలెక్ట్రోమీటర్, ఎన్విరాన్‌మెంటల్ టెస్టు ఛాంబర్స్ మరియు బ్యాటరీతో పనిచేసే ట్రాన్‌సిస్టరైజ్డ్ యూనిట్— 1 పిసి

2. BARC/P/MIA/7255 ఆఖరు తేది 25-3-68. ఫ్లైడ్రోజన్ ఫ్లేం, థర్మల్ కండక్టివిటీ అండ్ ఎలెక్ట్రాన్ కాప్చర్ డిటెక్టర్ అసెంబ్లీస్ మరియు అప్లికేషన్లలో 220 వాల్టులు, 50సి/ఎస్ ఎ. సి. మీద పనిచేయగల గ్యాస్ క్రోమటోగ్రాఫ్— 1 నెంబరు.

3. BARC/P/MIA/7261 ఆఖరు తేది 26-3-68. పవర్ సప్లయి (గ్రేటింగ్ మానో క్రోమిటర్ వగైరాలతోతేరిన ఆప్టికల్ బెంచి, బేసిక్‌ల్యాంపులతో పూర్తిగానుండు స్పెక్ట్రోఫోటోఫ్లోరిమీటర్—220వి, 50 సి/ఎస్ మీద పనిచేయుటకు— 1 నెంబరు.

4. BARC/P/MIA/7321 ఆఖరు తేది 26-3-68. టేప్ రికార్డింగ్ స్టాండర్డ్, స్పీడ్యాక్ పనితి మరియు ఆడియో ఇండికేషన్ పనితి వగైరాలతో పూర్తిగా నున్న ఎలెక్ట్రోమైయోగ్రాఫ్ 2 ఛానల్ డిస్‌ప్లే టైపు— 1 నెంబరు.

5. BARC/P/MIA/7322 ఆఖరు తేది 26-3-68. ఆక్సిపరీలతో పూర్తిగా వుంటూ డైయాగ్నస్టిక్ అప్లికేషనులకు 10/యువి ఓవర్‌లల్ సెన్సిటివిటి 2 ఛానల్ ఎలెక్ట్రోమైయోగ్రాఫ్— 1 నెం.

6. BARC/P/MIA/7487 ఆఖరు తేది 27-3-68. 220 వి, 50సి/ఎస్ ఎ. సి. మీద పనిచేయుటకు డిస్పర్సింగ్ ఎలిమెంట్ (గ్రేటింగు లేక ప్రిజం) ఆటోమిక్ అబ్సార్ప్‌షన్ బర్నర్ వగైరాలతో పూర్తిగానున్న ఆటోమిక్ అబ్సార్ప్‌షన్ స్పెక్ట్రోఫోటోమీటర్— 1 నెంబరు.

7. BARC/P/MIA/7492 ఆఖరు తేది 28-3-68. కంప్రెస్(ఆయిల్ ఫ్రీ) బంటర్ ఫిల్టర్స్ ఫిల్టర్స్ మల్టి స్టెప్స్ గార్నస్టోమీటర్ మరియు ఫోటోడిటెక్టర్ లతో నిర్మింపబడి ఆక్సిపరీలతో పూర్తిగా నున్న ఫ్లేంఫోటోమీటర్— 1 నెంబరు.

8. BARC/P/MIA/6422 ఆఖరు తేది 28-3-68. ఫిస్ట్‌పెన్ రెస్పాన్స్‌లో మరియు వివిధ రాట్టు నేగములతో రెండు పెన్ కరెంట్ రికార్డర్— 1 నెం.

టెండరు డాకుమెంట్ల ఖరీదు రు. 5. కంట్రాక్టుయొక్క సాధారణ షరతులు కాపీ 50 పైసలు. ఈ డబ్బును, అకౌంట్సు ఆఫీసర్ (సర్వీస్) మెహటా బిల్డింగ్, పాల్టన్‌రోడ్, బొంబాయి-1, వారికి తన వాయములందు అప్ప పనిదినములలో ఉ॥ 10 గంటలనుండి మధ్యాహ్నము 1 గంట వరకు చెల్లించి పొందవచ్చును. అవసరమైనచో దిగుమతి రైసెన్సు జారీ చేసుబడును. ఆయా లేదీలో టెండర్లు మ॥ 3 గంటల వరకు అందుకొనబడి, అదేదినం సాయంత్రం 4 గంటలకు తెరువబడును. ఏ వారణములు తెలుపక, తక్కువలేక ఏ టెండరైనా పూర్తిగా లేక పాక్షికముగా అంగీకరించు లేక నిరాకరించు, అధికారము రిజర్వు చేసికొనబడియున్నది.

davp-645(246)/67

ఏజంట్లు కావలెను

పూ శాలువలు,షర్టింగులు,సూటింగులు మంచి కమిషనుపై అమ్ముటకు ఏజెంట్లు కావలెను. ప్రైజులు అదనము, సాంపిల్సు ఉచితము.
Otto Textules, Ludhiana.1

మచిలిపట్నం మునిసిపాలిటీ

68_69 సం.పు టెండరు నోటీసు

1968—69 సం. నకు అద్దెకు, స్టేషనరీ, కెమికల్సు, క్లీనింగు, కన్సర్వెన్సీ సామానులు, సిరాలు, పబ్లిక్‌పర్పస్సు, వాటరు పర్పస్సులకు కావలయు సామానులు పగైరాసరఫరా చేయుటకుగాను సీలు చేయబడిన టెండర్లు, తి. 8—3—1968 తేది సాయంత్రం 3 గం. కు శ్రీకటరి గారిచేగాని, వారిచే అధికారము పొందిన వారిచేగాని ఆ దినమునే సాయంత్రం 3—30గంటలకు ఆ సమయమున హాజరులో వున్న టెండరుదారుల ఎదుట తెరువబడును. టెండరు షరతులు లగు లిపాలబిళ్లలు అంటించిన కవరు పంపే మునిసిపల్ ఖజానాలో0.25 చెల్లించి,వారి పూర్వకముగా లభిగిపొందవచ్చును.

(సం.) సుబ్బరాజు,
మునిసిపల్ సెక్రటరీ.

ది మిస్సింగ్ కాంట్రిబ్యూషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు : స్టీల్ స్ట్రీట్ హౌస్, 4వ ఫ్లోర్, దిండిగల్ వారాలోడ్, బొంబాయి—1.
మద్రాస్ / పోర్ట్ బ్లయర్
tss. స్టేట్ ఆఫ్ బాంబే
పైనౌక మద్రాసు నుండి పోర్టు బ్లయర్‌కు 25—2—1968వ తేదీన సు. 12 గంటలకు బయలుదేరును.
నౌకలో క్కు ఏర్పాట్లు ఉ. 9 గంటలకు ప్రారంభమగును.
నౌక రేవు వదలుటకు 24 గంటలు ముందుగా ప్రయాణికులు తమ టిక్కెట్లు తీసుకోవలెను. 23—2—68 మ. 12గంటలలోగా రవాణాకు సరకులు చేరవేయవలెను. ఆ తర్వాత నౌకాకు సరకులు అంగీకరింపబడవు.
ఇతర వివరములకు ఏజంట్లను సంప్రదించండి.
ఏజంట్లు :
కె. పి. వి. షేక్ సుహమ్మద్ రవుతర్ & కో, 41, లింగిచెట్టి వీధి, మద్రాసు—1.
ఫోన్: 25756 తంతి: 'SHIPINDIA (5 Lines)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఆర్. సి. నెం. 957/68 యల్
తేది 12—2—68

అటవీ శాఖ

సామిల్లు డివిజన్ — రాజమండ్రి

జీడి మామిడి పిక్కల యూనిట్సు యొక్కయూ, రేగు, తంగేడు చెక్క, కుంకుళ్ళు, చింతపండు, రిజర్వుల, అన్ రిజర్వుల నుండి సాగుచేసి తీసుకొని పోయే హక్కు వేలం నోటీసు.

ఇందు మూలముగా తెలియ చేయునదేమనగా గవర్నమెంటు సామిల్లుకు సంబంధించిన జీడి మామిడి పిక్కల యూనిట్సూ, రేగు, తంగేడు చెక్క, కుంకుళ్ళు, చింతపండు రిజర్వుల, అన్‌రిజర్వుల నుండి సాగుచేసి తీసుకొనిపోయే హక్కునూ, 29—2—68 తేది గురువారం నాడు ఉదయం 11 గంటలకు దివాన్ చెర్వు గ్రామములో ఫారెస్టరు వారి కార్యాలయమందు బహిరంగముగా ఫారెస్టు ఆఫీసరు, సామిల్లు డివిజన్ వారిచేగాని వారి అనుమతి పొందిన మరియొకరిచే గాని వేలం చేయబడును. వేలములో పాడదలచిన వారు షరతులను జిల్లా ఫారెస్టు ఆఫీసరు సామిల్లు వార్ని గాని రేంజి ఆఫీసరు, ప్రభుత్వ కలప డిపో వార్ని గాని కల్సుకొని గాని పోస్టు ద్వారా గాని తెలుసుకొనవచ్చును.

(సం.) ఎ. హెచ్. మూస్వీ,
జిల్లా అటవీ శాఖాధికారి,
సామిల్లు డివిజను, రాజమండ్రి.

తణుకు మునిసిపాలిటీ

వేలము నోటీసు

1968—69 సం. నకు మునిసిపల్ మార్కెట్టులోను, పశువుల శాలలో వీజు వసూలుచేయు అధికారపు గుత్తను, బస్సు స్టాండు ఆవరణములో అంగళ్ళు పెట్టుకొను అధికారమును, మాసాసేటు టోల్‌గేటు పెట్టుండలో రుసుములు పెట్టుకొనుటకు సుత్తను మునిసిపల్ సెక్రటరీ గారునాగ, వారిచే అధికారము పొందిన వారిచేగాని 6—3—68 తేది బుధవారం పగలు 9 గంటలనుండి బహిరంగముగా మునిసిపల్ ఆఫీసులో వేలము వేయబడును. వేలములో పాల్గొనువారు సరకు గుత్తలకు నిర్ణయించబడిన ధరావత్తు మొత్తమును ముందుగ చెల్లించి వేలములో పాల్గొనవలయును. మిగత వివరములు మునిసిపల్ ఆఫీసులో పనిదినము లందు కనుగొనవచ్చును. లేదా మునిసిపల్ సెక్రటరీగార్కి వ్రాసి తెలుసుకొనవచ్చును.

క్ర. నెం.	విషయములు	ధరావత్తు కట్టవలసిన మొత్తం
1.	మార్కెట్టులోని అన్ని దుకాణములపై రుసుము వసూలు చేయుట.	1500
2.	పంతులవధశాలలో రుసుము వసూలు చేయుట	400
3.	బస్సు స్టాండులో అంగళ్ళు పుంచుకొనుట	150
4.	మాసాసేటు టోలుగేటు పెట్టుండలో అంగళ్ళు పుంచుకొనుట.	20

(సం) యస్. ఈశ్వరయ్య, శ్రీకటరీ.
మునిసిపల్ ఆఫీసు, కడప॥ 14-2-68

విధాయకదళ నాయకునిగా శ్రీ వికల్ ఎన్నిక

కొన్ని పక్షాల అభ్యంతరం: సంక్షిర ప్రభుత్వ స్థాపనపై నాయకులతో నేడే గవర్నర్ చర్చ

లక్నో, ఫిబ్రవరి 21 :

ఉత్తరప్రదేశ్ సంయుక్త విధాయకదళ్ నాయకుడుగా శ్రీ ఆర్. సి. నిటల్‌ను దళ్ సర్వసభ్య సమావేశం నేడు ఎన్నుకున్నది.

దల్ నాయకునిగా కొనసాగడానికి శ్రీ చరన్ సింగ్ వ్యతిరేకించిన కారణంగా ఈ ఎన్నిక జరిగింది. ఇండిపెండెంట్సు, స్వతంత్ర పార్టీ, రిపబ్లికన్ పార్టీ, భారతీయ క్రాంతిదళ్ సభ్యులు శ్రీ వికల్ నాయకత్వం తమకు సమ్మతంకాదని ప్రకటించారు.

దల్ సర్వ సభ్య సంఘం నేడు సమావేశం జరిపిన సమావేశంలో శ్రీ చరన్‌సింగ్‌ను నాయకునిగా ఎన్నుకున్నది. కాని శ్రీ చరన్‌సింగ్ నాయకత్వాన్ని కొనసాగించడానికి వ్యతిరేకించినందున, రెండవసారి జరిగిన సమావేశంలో శ్రీ వికల్‌ను ఎన్నుకున్నది. రెండవసారి జరిగిన ఎన్నిక ఫలితాన్ని ఉపముఖ్యమంత్రి శ్రీ రామ ప్రకాశ (జనసంఘ) పత్రికా విలేఖరులకు తెలియజేశారు. సమావేశానికి హాజరైనవారు శ్రీ వికల్‌ను "ఏకగ్రీవంగా" ఎన్నుకున్నట్టు ఆయన చెప్పారు. నేడు జరిగిన రెండు సమావేశాలకు కూడా సంయుక్త సోషలిస్టు కానక సభ్యులు హాజరుకాలేదు. నేటి సమావేశానికి శ్రీ చరన్‌సింగ్ కూడా హాజరుకాలేదు. విధాయక్ దల్ నాయకునిగా కొనసాగడం తనకు ఇష్టంలేదని శ్రీ చరన్‌సింగ్ ఉప ముఖ్యమంత్రికి తెలిపిన అనంతరం నేటి మధ్యాహ్నం బారాబంకీ వెళ్లారు. (సంయుక్త విధాయక్ దల్ సమన్వయ సంఘం జనవరి 22 వ తేదీన ఆమోదించిన తీర్మానంలో జనవరి 31 వ తేదీనాటికి శ్రీ చరన్‌సింగ్ అన్ని పక్షాలను సంప్రతి సరకలేనిచో, శ్రీ వికల్‌ను కొత్త నాయకునిగా నామినేట్ చేయాలని నిర్ణయించింది.)

శ్రీ రామ ప్రకాశ్ మాట్లాడుతూ తాను గవర్నర్ శ్రీ బి. గోపాలరెడ్డిని కలుసుకొని దల్ కొత్త నాయకునిగా శ్రీ వికాల్ ఎన్ని కయినట్టు తెలుపగలనన్నారు.

శ్రీ వికల్ పేరును శ్రీ మాన్‌సింగ్(రిపబ్లికన్) ప్రతిపాదించగా, శ్రీ మల్లన్‌సింగ్ (జనసంఘ) బలపరచారు.

నిటల్ నాయకత్వానికి భారతీయ క్రాంతిదళ్ వ్యతిరేకత

లక్నో, ఫిబ్రవరి 21 : సంయుక్త విధాయక్‌దల్ కొత్త నాయకునిగా శ్రీ రామ్ చంద్రవికల్ ఎన్నికను తమ పార్టీ అంగీకరించదని శ్రీ చరన్‌సింగ్ పార్టీ అయిన భారతీయ క్రాంతిదల్ నేడు స్పష్టంగా ప్రకటించింది.

బి.కె.డి. శాసనసభ పక్షంకార్యదర్శి శ్రీ రాజ బహదూర్ ద్వివేది ఒక ప్రకటన చేస్తూ సంయుక్త విధాయక్‌దల్ నాయకునిగా శ్రీ వికల్ ఎన్నికను తమపార్టీ అంగీకరించదన్నారు. శ్రీ వికల్‌ను నాయకునిగా ఎన్నుకున్న సంయుక్త విధాయక్‌దల్ సర్వసభ్య సమావేశం సక్రమంగా ఏర్పాటుకాలేదనికూడా ఆయన అన్నారు.

ఒక్క జనసంఘం మినహా సంయుక్త విధాయక్‌దల్‌కు చెందిన మరే పక్షంకూడా శ్రీ నిటల్ నాయకత్వాన్ని అంగీకరించడం లేదని ఆయన అన్నారు.

ఉత్తరప్రదేశ్ శాసనసభలో సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఉగ్రసేన్ గవర్నర్ శ్రీ గోపాలరెడ్డిని కలుసుకున్న అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ తాను తన పార్టీ సంయుక్త విధాయక్ దల్‌లో భాగస్వాములుగా ఉంటారా అని ప్రభుత్వం తనను ప్రశ్నించిందని, తాను, తన పార్టీ సంయుక్త విధాయక్‌దల్‌లో ఉంటామని తాను గవర్నరుకు తెలియజేశానని అన్నారు. శ్రీ చరన్‌సింగ్ నాయకత్వాన్ని తమ పార్టీ ఆమోదించిందా అనిగవర్నరు ప్రశ్నించగా సంయుక్త విధాయక్ దల్ యేకగ్రీవంగానాగి,లేకదానికి సామీప్యంతో కాని ఎవరిని ఎన్నుకుంటే వారిని తమ పార్టీ ఆమోదిస్తుందన్న ఎస్.ఎస్.పి. జాతీయ కార్యవర్గం నిర్ణయాన్ని తాను ఆయనకు తెలిపానన్నారు.

ప్రజా సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ ప్రతాప్‌సింగ్, ఇండిపెండెంట్‌లు, స్వతంత్ర పార్టీ, రిపబ్లికన్‌పార్టీల నాయకులు దల్ నాయకునిగా శ్రీ వికల్‌ను ఎన్నుకుంటూ సంయుక్త విధాయక్‌దల్ సర్వసభ్య సమావేశం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించారు.

ఉప ముఖ్యమంత్రి శ్రీ రామ్‌ప్రకాశ్ మాట్లాడుతూ దల్‌నాయకత్వాన్ని కొనసాగించడానికి శ్రీ చరన్‌సింగ్ అంగీకరించారని, అయితే లిఖితమూలకంగా చెప్పలేదని శ్రీ ఉదిత నారాయణశర్మ నేటి ఉదయం విధాయక్‌దల్ సమావేశంలో చెప్పారని, ఈ సమాచారంపై శ్రీ చరన్‌సింగ్‌ను మళ్లీ నాయకునిగా దల్ ఎన్నుకున్నదని, శ్రీ చరన్ సింగ్ నన్ను సమావేశంలో మాట్లాడాలని సర్వసభ్యసమావేశంవాంఛించిందని, కాని ఆయన రానందున ఉదయం సభ వాయిదావేసిందని అన్నారు.

ఆ తర్వాత దల్ సర్వసభ్య సమావేశం ఆమోదించిన తీర్మానం పాటాలి తాను చరన్ సింగ్‌కు సంపానని, ఆయన దల్ నాయకునిగా మళ్లీఎన్నుకొనబడినట్టేకూడా తెలిపానని, కాని తనఆమోదానికి శ్రీ చరన్‌సింగ్ కొన్ని షరతులు విధించారని, దురదృష్టవశాత్తు ఆయన షరతులు సమావేశం ముందుపెట్టబడలేదనిఅందుచేత ఆయన నాయకత్వం స్వీకరించడానికి అంగీకరించలేదని అన్నారు. ఆ తర్వాత మళ్లీ దల్ సమావేశాన్ని శ్రీ నిటల్‌ను కొత్త నాయకునిగా ఎన్నుకొన్నారని రామప్రకాశ్ చెప్పారు.

కేంద్రం పరిశీలన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:ఉత్తరప్రదేశ్‌లో అనుక్షణం సంభవిస్తున్న రాజకీయ పరిణామాన్ని కేంద్ర నాయకత్వం అతి జాగ్రత్తగా గమనిస్తున్నది. ఉత్తరప్రదేశ్ వ్యవహారంలో జోక్యం చేసుకొనాలని కేంద్రం ఎంతమాత్రం తొందర పడటంలేదు.

నేడే లక్నోలోని పరిస్థితిని సమీక్షిస్తున్న గవర్నర్ డాక్టర్ బి. గోపాలరెడ్డి వినే దిక కోసరం కేంద్ర నాయకులు ఎదురు చూస్తున్నారు.

ఇప్పటికైనా రాష్ట్రంలో కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని రక్షించగల నిశ్చిత పరిణామం ఏదైనా ఏర్పడవచ్చునని కేంద్ర నాయకత్వం నిశ్చితమైనవారు పేర్కొంటున్నారు.

సంయుక్త విధాయక్‌దల్ శ్రీ చరన్‌సింగ్‌నే నాయకునిగా ఎన్నుకోవటానికీ, ఆయన దానికి అంగీకరించటానికి ఇంకా అవకాశం లేక పోలేదు అని కేంద్ర నాయకులు భావిస్తున్నారు.

దీనికి ప్రత్యామ్నాయంగా ఒకే నూర్గం ఉన్నట్లు కేంద్ర నాయకులు భావిస్తున్నారు. సంయుక్త విధాయక్‌దల్ విచ్ఛిన్నం అయితే కాంగ్రెసును ప్రభుత్వము ఏర్పరచటానికి గవర్నరు ఆహ్వానించవలసి ఉంటుంది.

ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయటానికి కాంగ్రెస్ సారీ నాయకుడు శ్రీ సి.బి. గుప్త నిరాకరిస్తే అప్పుడు రాజ్యాంగం ప్రకారం చర్య తీసుకుంటారు.

శ్రీ రామచంద్రవికల్ ఎన్నికను విధాయక్ దల్‌లోని ఆరు పక్షాలు—వివాదాస్పద కమ్యూనిస్టు, పి.ఎస్.పి., ఇండిపెండెంట్సు, స్వతంత్ర, రిపబ్లికన్, భారతీయ క్రాంతిదళ్‌లు సమర్థించడం లేదు. అందుచేత ప్రభుత్వం ఏర్పాటు చేయాలని శ్రీ సి.బి. గుప్తను గవర్నరు కోరవచ్చునని పదంతులు వ్యాపించి ఉన్నాయి. తమ పార్టీకిమెజారిటీ స్పష్టంగా ఉంటేనేగానితాము దీనికి సిద్ధంగా లేమని శ్రీ గుప్త చెప్పినట్లు తెలుస్తున్నది.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్‌కు కేంద్రానికి మధ్య సంప్రదింపులు జరగడంలేదు. శ్రీ చరన్‌సింగ్ వర్గంకూడా కేంద్రంలో సంప్రదింపులు జరపటంలేదు. దానిని బట్టి కాంగ్రెస్ సహాయంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటం శ్రీ చరన్‌సింగ్‌కు ఇష్టంలేదని తేలిపోయింది.

సంయుక్త విధాయక్ దల్‌లోని శ్రీ వికల్ ప్రత్యర్థులు తమ పట్టుదలను విడువకపోతే శాసనసభలో దల్‌కు మెజారిటీ ఉండదని పరిశీలకులు భావిస్తున్నారు.

గవర్నర్ ప్రకటన

లక్నో, ఫిబ్రవరి 21 : రాష్ట్రంలో సుస్థిరతగల ప్రభుత్వం ఏర్పాటుకుగల అవకాశాలగురించి పరిశీలించేందుకు ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ బి. గోపాలరెడ్డి ప్రస్తుతం అధికారంలో ఉన్న సంయుక్త విధాయక్ దల్‌కు చెందిన వివిధ పార్టీల నాయకుల, కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశాన్ని రేపు ఏర్పాటు చేస్తున్నారు.

గవర్నరు నేటిరాత్రి పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ వ్యక్తులపట్ల తనకు ఆసక్తి లేదని, ఏ నిర్ణయమైనా తీసుకోవడానికి ముందు ఇందుకు సంబంధించిన వారందరితోనూ చర్చలు జరుపుతానని అన్నారు.

వాషింగ్టన్‌లో రష్యా దౌత్యాలయంలో ప్రేలుడు

వాషింగ్టన్, ఫిబ్రవరి 21: నేటి ఉదయం ఇక్కడి సోవియట్ దౌత్య కార్యాలయంలో జరిగిన ప్రేలుడు వల్ల, దౌత్య కార్యాలయానికి విశేష నష్టం సంభవించిందని, అయితే ఎవరూ గాయపడినట్లు వార్తలు రాలేదని పోలీసులు చెప్పారు.

వైట్ హౌస్‌కు ఉత్తరంగా నాలుగు బ్లాకులలో రష్యన్ దౌత్య కార్యాలయం వున్నది. ఈ కార్యాలయం వారు మూల ప్రేలుడుకు పెద్ద రంధ్రం ఏర్పడింది. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 5.52 గంటలకు ఈ ప్రేలుడు జరిగిన తర్వాత ఒక వ్యక్తిని ఆరెస్టు చేసినట్లు పోలీసులు చెప్పారు. ప్రేలుడుకు భవనం మధ్య భాగానగల కాంక్రీట్ కట్టడం కొంత ధ్వంసమయింది. సమీప భవనాలలోని కిటికీలు దెబ్బతిన్నాం.

ఈ ప్రేలుడులో కొంతమంది గాయపడినట్లు దౌత్య కార్యాలయం ప్రతినిధి చెప్పారు. అంతకంటే ఏమీ వ్యాఖ్యానించలేదు.

టాస్ ప్రకటన

మాస్కో, ఫిబ్రవరి 21 : వాషింగ్టన్‌లోని రష్యా రాయబార కార్యాలయంలో జరిగిన ప్రేలుడు అమెరికన్ అధికారుల ప్రోద్బలంతో జరిగిన కవ్వింపు చర్య అని సోవియట్ వార్తాసంస్థ టాస్ ఆరోపించింది. ఎన్నో హెచ్చరికలు వచ్చినప్పటికీ దౌత్య కార్యాలయం వెలుపల తగినంతగా భద్రత చర్యలను అమెరికా అధికారులు తీసుకొనలేదని విమర్శించింది.

ఒక బాంబువల్ల ఈ ప్రేలుడు సంభవించిన దని, నష్టం ఎక్కువగానే జరిగిందని, తెలిసింది.ఈసంఘటనను 'నేరం

పాక్‌తో ఒప్పందం శ్రీ శాస్త్రికి తెలుసు

రాజ్యసభలో స్వరణ్‌సింగ్ స్పష్టీకరణ: గోప్యంగా ఉంచాలన్న ఆరోపణల ఖండన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:

కశ్మీర్‌పై మధ్యవర్తిత్వానికి 1960 లో పాకిస్తాన్ జేయాంగమంత్రికి మధ్య జరిగిన ఒప్పందం ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రికి తెలియకుండా 'గోప్యంగా' వుంచబడిందన్న ఆరోపణను, రక్షణమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు రాజ్యసభలో ఖండించారు.

వాస్తవ మేమిటో తెలుసుకోకుండా, వార్తా పత్రికలో వచ్చిన ముఖ్యప్రాతివదికగా స్వతంత్ర సభ్యుడు శ్రీ దయాభాయ్ పటేల్ ఈ ప్రశ్న వేసినందుకు ఆయన తీవ్రవ్యతిరేకత తెలిపారు. ఈ ఒప్పందం నిజానికి సభకు సమర్పించబడిందు ఆయన అన్నారు.

శ్రీ పటేల్, ఆవరిణిత మనకులో కుట్ర తనంగా, ప్రవర్తిస్తున్నారని అభిప్రాయపడ్డారు. ఒప్పందం విషయమై శ్రీ శాస్త్రిని అంధకారంలో వుంచడం జరిగిందని, అందువల్లనే ట్రిబ్యునల్ ముందు మన కేసు పోయిందనడం ఆయన మేధాశక్తికి పరిపాలనా నిర్వహణక తీవ్రమైన అన్యాయం చేయడమేనని శ్రీ స్వరణ్‌సింగ్ చెప్పారు. యు. ఎన్. ఐ

(ప్రశ్నోత్తరాల కాలంలో కచ్ తీర్పుపై వచ్చిన ప్రశ్న వెంటనే శ్రీ స్వరణ్‌సింగ్ పై ప్రకటన చేశారు. శ్రీ పటేల్ చేసిన ప్రకటన సమాధానం యివ్వబడకుండా సభ రికార్డులోకి ఎక్కినందున ప్రతి ప్రకటన చేయడానికి అనుమతి యివ్వవలసిందని శ్రీ స్వరణ్‌సింగ్ సభాధ్యక్షుని కోరారు.

"1965 ఏప్రిల్— మే నెలల్లో పరిస్థితి విషమరూపం దాల్చిన కాలంలో, 1960లో స్వరణ్‌సింగ్‌కు, అప్పటి పాకిస్తాన్ జేయాంగ మంత్రి జెస్టినెంట్ జనరల్ షేక్‌కు మధ్య జరిగిన ఒప్పందం విషయం ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రికి తెలుకుండా ఉంచడం జరిగిందని "స్టేట్స్‌మన్" పత్రిక నేడు వ్రాసిన సంపాదకీయాన్ని శ్రీ పటేల్ ఉదహరించారు.

జనరల్ షేక్‌కు, భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన శ్రీ స్వరన్ సింగ్‌కు మధ్య చర్చలు జరిగిన దరిమిలా ఈ ఒప్పందం జరిగింది.

కచ్ సమస్యను ఒక స్వతంత్ర సంస్థానికో, ట్రిబ్యునల్‌కో నివేదించి దాని నిర్ణయాన్ని ఆమోదించడం మంచిదని రాము యిప్పటికీ భావిస్తున్నామని 1958 లో పాకిస్తాన్ ప్రధాని శ్రీ ఫిరోజ్‌ఖాన్‌నూన్ వచ్చి వెళ్ళిన తర్వాత శ్రీ నెహ్రూ అన్నారని శ్రీ స్వరన్‌సింగ్ పేర్కొన్నారు. అయితే అప్పటి పాకిస్తాన్ ప్రధాని అందుకు అంగీకరించలేదని శ్రీ స్వరన్‌సింగ్ తెలిపారు.

ప్రభుత్వం అనుసరించే విధానాలనుంచి తాము వైదొలగమనడం తప్పని శ్రీ స్వరన్ సింగ్ అన్నారు.

ఆ సమయంలో శ్రీ రాజనారాయణ (ఎస్. ఎస్. పి.) ఏదో అనబోయారు కాని, ఆ విషయం తర్వాత ప్రస్తావించవలసిందని చెబుతూ, సభాధ్యక్షుడు తర్వాత ప్రశ్న తీసుకున్నారు. (యు. ఎన్. ఐ.)

1960 లో కచ్ ప్రాంతం వివాదగ్రస్తమని అంగీకరించడానికి ఆ తర్వాత దాన్ని ట్రిబ్యునల్‌కు నివేదించడానికి తాము బాధ్యులమన్న ఆరోపణను శ్రీ స్వరన్‌సింగ్ ఖండించారు.

స్వతంత్ర సభ్యుడు శ్రీ దయాభాయ్ పటేల్ ఆరోపణ చేశారు.

—o:o—

తమ్మిలేరు పథకం ఇప్పట్లో అమలు కాదు

శాసన సభలో మంత్రి సిద్ధారెడ్డి స్పష్టీకరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 22: రాష్ట్ర ప్రభుత్వము ఆర్థికంగా అతి క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటుండటం దృష్ట్యా అత్యవసర భవిష్యత్తులో తమ్మిలేరు పథకాన్ని చేపట్టే అవకాశం లేదని నీటిపారుదల శాఖామంత్రి శ్రీ కీలం సిద్ధారెడ్డి ఈ నేడు శాసనసభలో స్పష్టంచేశారు.

ఏలూరు పట్టణానికి తమ్మిలేరు పరివాహం వల్ల నష్టం కలుగకుండా నివారించేందుకు, 1964 వరదలలో నష్టం, నష్టపు తూర్పు, పడమర తమ్మిలేరు నదుల గట్టులను మరమ్మత్తు చేయించడం, ఈ నదుల పొడవునా అవసరమైనచోట్ల గట్టు వేయించడంవంటి చర్యలు చేపడుతుంటే చాలునని భావిస్తున్నారు కూడా సుంకరి ఈ నేడు ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ మూలే వెంకటనారాయణ అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వానికి రు. 12 లక్షలు ఖర్చు కానున్నదని అంచనా వేయబడిందనీ, ఇందులో రు. 7 లక్షలు అప్పుడే ఖర్చు చేయడం జరిగిందనీకూడా ఆయన తెలియజేశారు.

మురుగునీరు మూలంగా యేర్పడే వేటలు తొలగించడానికి డ్రెయిన్లు తవ్వించే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ, అందుకు విడిగా ద్రవ్యం కావలసి ఉంటుందనీ మంత్రి వివరించారు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667. N 26

ఎక్సయిజ్ సుంకం విధింపు అధికారం

(1 వ పేజీ తరువాయి)

వాణిజ్య వస్తువులు ఇతర దేశాలకు ఎగుమతి చేయడంవలన 50 కోట్ల రూపాయలవరకు విదేశీమారకం కేంద్రం రాబట్టుకొంటుండగా, రాష్ట్ర అవసరాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం విదేశీ మారకం లేదని చెప్పడం శోచనీయమని ఆయన పేర్కొన్నారు.

స్కాలర్‌షిప్పులు బూటకం

పేద ప్రజల పిల్లలకు స్కాలర్‌షిప్పులు ఇస్తున్నమంటూ శ్రీ కోటయ్య నిరాశతంగా దుయ్యబట్టారు. సబుకుబడి గలిగివున్నవారికి, హోదా గలిగివున్న వారికి, అప్తులకు, ఆప్తులకు మాత్రమే అధికారంలో వున్నవారు స్కాలర్ షిప్పులు ధారాదత్తం చేస్తున్నారని చెబుతూ, "ఈ వ్యవహారం అంతా కేవల బూటకమే" అని కాంగ్రెస్ సభ్యుడు హేళన చేశారు. తమ విమర్శ సత్యదూరమని ప్రభుత్వం భావిస్తే గత సంవత్సరం యిచ్చిన స్కాలర్‌షిప్పులు ఎవరికి లభించినవో, ఒక హైకోర్టు న్యాయమూర్తిని నియమించి, విచారణ జరిపించడం న్యాయమని వాదించారు.

"పేదల స్థితిని మెరుగు చేయడం మన లక్ష్యమని, సామ్యవాద సిద్ధాంతాన్ని గూర్చి మాట్లాడుతూ, ఎందుకు వారి కళ్ళు గప్పి వ్యవహరించడం ?" అని ఆయన తమగర్జాన్ని వ్యక్తంచేశారు.

విద్యా విధానంపై నిరసన

రాష్ట్ర విద్యావిధానం కూడా శ్రీ కోటయ్య తీవ్ర విమర్శకు గురి అయింది. విద్యా విధానం ఉపాధి కల్పనకు దోహదం చేసేదిగా వుండాలని ఆయన అన్నారు. సచివాలయంలో ఎం. ఎ. బి. ఎల్. చదివిన వ్యక్తులు గుమాస్తా వుద్యోగాలు చేయవలసి వస్తుండడం విచారకరమని చెప్పారు. ఉద్యోగాల విషయంలో అన్ని ప్రాంతాలకు చెందినవారి మధ్యన సమాన సంపర్కం జరగాలని మనం కేంద్రాన్ని కోరుతూన్నప్పుడు, రాష్ట్రంలో కూడా అదే విధానాన్ని అనుసరించడం ఉత్తమమని ఆయన అన్నారు. ఎందరు ఉన్నత పదవులలో వున్నారని ప్రశ్నించారు.

అనేక మంది వ్యక్తులు, విద్యావంతులు, మేధావంతులు అయినప్పటికీ క్రింది తరగతులకు చెందిన వారు కావడంతో వారిని ప్రోత్సహించేవారు. ప్రభుత్వంలో లేకుండా పోవడం జరుగుతోందని ఈ సభ్యుడు అన్నారు.

పనిరాయితో ఆగిన ప్రాజెక్టులు

శాసనసభలో సభ్యుల విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 22:—పునాది రాళ్ళు వేసిన పిమ్మట "మూల బడిన" ప్రాజెక్టులను నేడు రాష్ట్ర శాసన సభలో ప్రధానంగా ప్రస్తావించడం జరిగింది.

1961లో పునాది రాయి వేసి నుమారు ఐదు లక్షల రూపాయలు ఖర్చు చేసిన తర్వాత విస్మరించ బడిన కడప జిల్లాలోని తొగూరు పేట ప్రాజెక్టును గురించి ప్రశ్నోత్తరాల సమయంలో పై ప్రస్తావన వచ్చింది.

ఒక కోటి రూపాయలు ఖర్చు అయి ఈ ప్రాజెక్టు సుమారు పది వేల ఎకరాల భూమిని సాగులోకి తెస్తుంది. ఈ ప్రాజెక్టును మూడవ ప్రణాళికలోనే చేర్చడం జరిగింది. అయితే ఆ ప్రణాళికా కాలంలో ఏ సంవత్సరంలోనూ ఇందులో డబ్బు కేటాయించబడలేదు.

రాష్ట్ర ఆర్థిక వనరులు సరిపోని కారణంగా ప్రాజెక్టును పూర్తి చేయడం సాధ్యపడలేదని, ఆ పిమ్మట పూర్తిగా స్వస్తి చెప్పడం జరిగినదని నీటిపారుదల మంత్రి శ్రీ కీలం సిద్ధారెడ్డి సభ్యుల ఉపప్రశ్నల పరంపరకు జవాబు చెప్పారు.

నిధులు కేటాయించకుండా పునాది రాళ్ళు వెయ్యడం సరిపోటి అయినదనీ, ఇక ముందయినా డబ్బు కేటాయింపు జరుగక ముందే పనులు ప్రారంభించే పద్ధతికి స్వస్తి చెప్పాలని కాంగ్రెస్ సభ్యులు శ్రీమతి ముసునూరి కస్తూరిదేవి వాదించారు.

ఈ ప్రాజెక్టుకు సంబంధించిన నిధులు జిల్లా వర్గంలో కాంగ్రెస్ సభ్యుడు 1962 ఎన్నికలలో గెలువాలన్న ఉద్దేశ్యంతో తొగూరు పేట ప్రాజెక్టుకు పునాది రాయి మాత్రం వేసి ప్రజలను ఆశపెట్టటం జరిగిందని ప్రతిపక్ష సభ్యులు ఆరోపించారు.

పునాది రాళ్ళు వేసిన తర్వాత పనులు ఆగి పోయిన ప్రాజెక్టులు పది వన్నెండు వరకు ఉన్నవని వీటిమధ్యన ప్రభుత్వం విశిష్ట ఏమి చూపడం లేదని మంత్రి వాదించారు.

కడప జిల్లా కరవు ప్రాంతం గనుక, నాల్గవ ప్రణాళికలోనయినా ఈ ప్రాజెక్టును చేపట్టడానికి కేంద్రానికి సిఫార్సు చేయవలసినదనీ, ఖర్చు పెట్టిన ఐదు లక్షలు వృథా చేయ వద్దనీ ప్రతిపక్ష సభ్యులు శ్రీ ఎన్. రాఘవరెడ్డి, ఆర్. మహానంద ప్రభృతులు విజ్ఞప్తి చేశారు.

ఖర్చు చేసిన ఐదు లక్షల రూపాయలు కే యించినట్లుగా పరిగణించి, వెంటనే ఈ ప్రాజెక్టును ప్రణాళికా సంఘ పరిశీలనకు పంపాలని ప్రధాన ప్రశ్న వేసిన శ్రీ బి. రత్న సభాపతి కోరారు.

ప్రభుత్వం వీలైన ప్రయత్నాలు తప్పకుండా చేయగలదని మంత్రి హామీ ఇచ్చారు.

—o:o—

అనంతపురం పాలిటెక్నిక్ విద్యార్థుల సమ్మె విరమణ

అనంతపురం, ఫిబ్రవరి 22: అనంతపురంలో, ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు సమ్మె విరమించి రేపటినుంచి తరగతులకు హాజరగుటకు నిర్ణయించినటు విద్యార్థి సంఘ అధ్యక్షులు తెలియజేశారు.

నాగార్జునసాగర్‌కు అదనపు నిధులు

కేంద్రాని గట్టిగా ఒత్తిడి చేయాలని రాష్ట్రశాసనసభలో సభ్యుల విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి: 21 నాగార్జున సాగర్‌కు కేంద్రం నుంచి అదనపు నిధుల కోసం గట్టి కృషి చేయాలని నేడు శాసనసభలో పలువురు సభ్యులు విజ్ఞప్తి చేశారు.

శ్రీ రావిపాటి మహానంద (డి.ఎస్.) నీటి పారుదల ప్రాజెక్టులు చేపట్టడంలో, సత్వర ఫలితాలు నమ్మేవాటికి ప్రాధాన్యం ఇవ్వాలనీ, నాగార్జునసాగర్ ప్రాజెక్టుక అదనపు గ్రాంటుల కోసం కేంద్రంలో ఉన్న ఆంధ్ర నాయకులు గట్టి కృషిచేయాలనీ కోరారు.

కొత్త ధాన్యం సేకరణ సందర్భంలో కొల్లేరు రైతులను అధికారులు నానా బాధలకు గురి చేస్తున్నారని శ్రీ సి.హెచ్.ఎస్.ఆర్. వి.పి. మూర్తి రాజు (కాంగ్రెస్) ఆరోపించారు. ఈ విషయాన్ని లోగడ పలుమార్లు తాము ప్రభుత్వ దృష్టికి తెచ్చి ఉన్నామనీ, ఫలితం మాత్రం శూన్యమేనని విమర్శించారు. "ఈ విషయాన్ని గురించి ఎవరూ ఎందుకు పట్టించుకోరు ? ఎందుకు అర్థం చేసుకోరు? అర్థం చేసుకోటానికి కనీసం ప్రయత్నమైనా ఎందుకు చేయరు ?" అని ఆయన ఆగ్రహంతో ప్రశ్నలపరంపరను కురిపించారు. కొత్తగా బకాయిల వసూలు సందర్భంలో రైతుల భూములనుకూడా జప్తులు చేయటం జరుగుతోందన్నారు. సంట పండనిచోట్ల కూడా లెవీ ఘిస్తున్నారని చెప్పారు. "ఈ అన్యాయాన్ని కలెక్టరు దృష్టికి తెస్తే, మాకు అధికారంలేదని అన్నారు. నిబంధనలు పరిశీలిస్తూంటే అవినీతికి దారితీసేవిగా మాత్రమే ఉన్నవి. ఇప్పటికయినా కనీసం రెవిన్యూ కార్యదర్శిగానీ, రెవిన్యూ మంత్రిగానీ, తక్షణం వెళ్ళి అక్కడ న్యాయం జరపాలి" అని శ్రీ మూర్తిరాజు అభ్యర్థించారు.

సంస్కృతమును ప్రోత్సహించాలని ఆయన కోరారు. సంస్కృత పదాలవలన తెలుగుకూడా చక్కగా అభివృద్ధి అవుతుందని ఆయన చెప్పారు.

రెండుసంవత్సరాలుగా గ్రాంట్లు అందని సంస్కృత పాఠశాలలు ఉన్నాయనీ ఇది న్యాయంకాదని చెప్పారు. భవనాల నిర్మాణం పెద్ద ఎత్తున సాగుతున్నదనీ, ఈ కార్యక్రమంపై ఖర్చుచేసే డబ్బు, సత్వర ఫలితాలిచ్చే పథకాలపై వ్యయపర్చటం సబబనీ ఆయన చెప్పారు.

ప్రభుత్వ ఆస్పత్రులలో పనిచేస్తున్న, డాక్టర్‌లను ప్రయివేటు ప్రాక్టీసు చేయనీయ వద్దని శ్రీ మూర్తిరాజు గట్టిగా వాదించారు. ఏ ఆస్పత్రులకు వెళ్లినా ముడుపు చెల్లించనిదే డాక్టరులు వినని పరిస్థితి ఉన్నదని చెప్పారు.

చిత్తూరుజిల్లాలో నీటిపారుదల వసతులు లేక రైతులు బాధలు పడుతున్నారనీ, చిన్న నీటివనరులు చేపట్టడానికి కొంతవరకు విరాళాలు యివ్వడానికికూడా రైతులు సిద్ధంగా ఉన్నారని శ్రీ ఆంజనేయులునాయుడు (కాం) చెప్పారు. చిత్తూరుజిల్లాలో మద్రాసు, ఆంధ్ర సరిహద్దులలో సబ్‌స్కార్ తీర్పు క్రింద కొన్ని ప్రాంతాలు మద్రాసులో కలిసి నవనీ, ఈ ప్రాంతాల్లో డి.ఎం.కె. పార్టీ కార్యకలాపాలు ముఖ్యంగా హిందీ వ్యతిరేక ఉద్యమం సందర్భంలో ఉద్భవంగా ఉండటంవలన అశాంతియుత వాతావరణం ఏర్పడిందనీ, శాంతి భద్రతలు నెలకొల్పటానికి, రాష్ట్రప్రభుత్వం ఆలోచించాలనీ ఆయన కోరారు.

చిత్తూరులో ఉన్న జిల్లా కేంద్ర ఆస్పత్రిలో పడకల సంఖ్య తక్కువగా ఉందనీ, ప్రసవానికి వచ్చే స్త్రీలకు, పరంపాలలో బస ఏర్పాటు చేయవలసి వస్తున్నదనీ ఆయన అన్నారు.

శ్రీ అప్పదాత మాధవరావు (జనసంఘం) రాష్ట్రంలో ప్రణాళికా విధానం విఫలం అయిందనీ, ఇందుకు గల కారణాలను విచారించడానికి ఆర్థిక పరిస్థితిని మెరుగుచేయటానికి, ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలనీ కోరారు.

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ సన్నగిల్లినదని ఆయన ఆరోపించారు. శ్రీకాకుళం, నల్లొండ ప్రాంతాల్లో నక్సల్‌బరీ చర్యలు కొనసాగుతున్నవని ఆయన చెప్పారు.

శ్రీ ఎం.వి. రాజారావు (కాంగ్రెస్) ప్రజా సంక్షేమ పథకాలకు రూపొందించటంలో ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వంతో సహకరించాలని కోరారు.

శ్రీ బి. పుల్లారెడ్డి (పి.డి.పి.) సోమశిల ప్రాజెక్టును సత్వరం చేపట్టాలని విజ్ఞప్తిచేశారు. రాష్ట్రానికి ఆర్థిక సహాయం చేయకుండా ఉన్నదని కేంద్రప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఇటీవల కాంగ్రెస్ సభలపై చేసిన ఖర్చు వృథా కాకుండా రాష్ట్ర కాంగ్రెసు నాయకులు, కేంద్ర నాయకులకు రాష్ట్ర అవసరాలకు ఉపయోగించుకొని ఉండవలసినదని ఆయన అన్నారు.

రాష్ట్ర సహకారశాఖ పనిచేస్తున్న తీరును సమర్థించారు.

శ్రీ బి. బి. అప్పారావు (డి. ఎస్.) బడ్జెట్ అంతా "అంతా గారడి"గా ఉన్నదని అన్నారు. రాష్ట్ర ఆర్థిక విధానాలపై "విదేశ

విజయవాడపట్టణంలో ఎందిదార ఇరవరాలలో కోత

విజయవాడ, ఫిబ్రవరి 20: విజయవాడ పట్టణంలో ఈ నెల మొదటి వెక్కంరోజులకు గాను కార్డుల మీద సరఫరా చేసే పంచదార ఆరకేజీ తగ్గించారు. వినియోగ దార్లకు ముందుగా ఏ మాత్రం నోటీసు లేకుండా ఉన్నట్లుండి తగ్గించటం వల్ల వినియోదార్లు విశాభంగం చెంది అల్లరి పేళ్ళిపోయారు.

వియత్నాంగ్ చక్రబంధంలో సైగాన్

సైగాన్, ఫిబ్రవరి 22:— నేటి ఉదయం వియత్నాంగ్ దళాలు చతుర్ముఖ దాడి ఫలితంగా సైగాన్ నగరం దిగ్బంధితమైంది.

వియత్నాంగ్ సైనికులు గత కొద్ది రోజులుగా నగర శివార్ల నుంచి మూడు వైపుల నుంచి ముట్టడి చేయడం ప్రారంభించారు ఈ ముట్టడి నిన్న సగలు, అర్ధరాత్రి నుంచి నాలుగో వైపు నుండి కూడా ప్రారంభమైంది. నాల్గవ వైపు అనగా నగర దక్షిణ భాగం.

సైగాన్‌కు ఆగ్నేయంగా తొమ్మిదిమైళ్ళ దూరంలో ఉన్న బన్‌గియా పట్టణం ప్రభుత్వ పోలీసు చౌకీపై వియత్నాంగ్‌లు నేటి ఉదయం దాడి చేశారని పోలీసు ఉన్నత వర్గాలవారు తెలియజేశారు.

సైగాన్ నగరంపై వియత్నాంగ్ దళాలు నిన్న మూడు వైపుల నుంచి దాడి చేయగా, అవి దాదాపు 25వ పదాతిదళం సైనికులుతీవ్రంగా ప్రతిఘటించారని, 128 మంది గెరిల్లాలను హతమార్చారని అమెరికన్లు, ముగ్గురు మరణించగా, 21 మంది గాయపడ్డారని అమెరికా సైనికాధికారులు ప్రకటించారు.

'భూమిశిస్తు రద్దు చేయాలి'

మండలిలో దివి కొండయ్యచౌదరి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 21: అనేక ఆర్థిక యిబ్బందుల నెదుర్కొన్నప్పటికీ ఒరిస్సా ప్రభుత్వం భూమి శిస్తు రద్దు చేసిందని, ఆంధ్ర ప్రదేశ్ కూడా, అదే విధంగా భూమిశిస్తును రద్దు చేసి రైతులకు సహాయ పడాలని స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ దివి కొండయ్య చౌదరి నేడు శాసన మండలిలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

బడ్జెట్‌పై రెండవ రోజు సాధారణ చర్చలో పాల్గొంటూ, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటి నుంచి, యిప్పటి వరకు ప్రభుత్వ ఆదాయం 80 కోట్ల రూపాయల వరకు పెరిగిందని, అయినప్పటికీ ప్రభుత్వం లోటు బడ్జెట్‌లను ప్రవేశపెట్టి అదనపు పన్నులను విధిస్తున్నదని విమర్శించారు.

ప్రభుత్వ నిర్వహణలో జరుగుతున్న దురాసు అరికట్టిన పక్షంలో అదనపు పన్నులను విధించకుండానే కార్యక్రమాలు అమలు చేయవచ్చునని ఆయన అన్నారు.

ఆర్థిక వనరులను పెంచుకోవడానికి మద్య నిషేధాన్ని రద్దు చేయాలని కూడా ఆయన సూచించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తి లాభాలు పొందాలంటే ఆ ప్రాజెక్టు రెండవ దశ నిర్మాణం పూర్తిగావాలని ఆయన అన్నారు.

విద్యా రంగంలో ప్రభుత్వానికి ఒక నిర్దిష్ట విధానం ఉండాలని, తరచు ప్రయోగాలు చేయకూడదని అన్నారు.

శ్రీ ఈర్నేని లింగయ్య (కాం) త్రిభాషా సూత్రాన్ని సమర్థించారు.

పంచాయితీ రాజ్య శాఖలో పని చేసే ఉద్యోగులు పేకాట ఆడటం తప్ప వేరే పని చేయడం లేదని అన్నారు.

శ్రీ జి.కృష్ణమూర్తి (కాం) క్రిష్ణా బ్యారేజీ క్రింది కాలువలకు మరమ్మతు చేసి వాటిని నెడల్పు చేయాలని అన్నారు. మిత్రా కమిటీ సిఫార్సులను అమలు చేయాలని అన్నారు. ఇందుకుగాను అభివృద్ధి పన్ను వెల్లించడానికి కూడా రైతులు సిద్ధముగా ఉన్నారని అన్నారు.

శ్రీ పై. సి. రంగారెడ్డి (జనసంఘం) ప్రణాళికల పద్ధతి లోప భూయిష్టముగా వున్నదని అన్నారు.

రైతులకు గిట్టుబాటు ధరలు యివ్వాలని అన్నారు.

విశాఖ రేవు అభివృద్ధికి 4వ ప్రణాళికలో 20.80 కోట్లు

హైదరాబాద, ఫిబ్రవరి 22:

విశాఖరేవు అభివృద్ధికి నాలుగవ ప్రణాళికలో 20.80 కోట్లు కేంద్ర ప్రభుత్వం కేటాయించింది.

ఈ మొత్తంలో సగం విశాఖరేవు పరిపాలనా సంస్థ భరించాలి. తతిమ్మా సగం కేంద్రప్రభుత్వం ఇప్పటి ఆలోచన ప్రకారం ఋణంగా ఇస్తుంది.

ఈ సంగతి ఇవాళ రాష్ట్ర శాసనసభలో ఇరిగేషన్‌మంత్రి శ్రీ కీలం సిద్ధారెడ్డి చెప్పారు. శ్రీ పి. ఒ. సత్యనారాయణరాజు, మరికొందరు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, నాలుగవ ప్రణాళిక ఖరారు కాలేదు గనుక ఈ విశాఖ రేవు అభివృద్ధి పథకం కూడా ఖరారు కాలేదని తెలియజేశారు.

శ్రీశైలమల్లికార్జునునికి శ్రీ తిమ్మారెడ్డి అర్చనలు

మార్కాపురం, ఫిబ్రవరి 20: ఆంధ్రప్రదేశ్ ఆహార శాఖామాత్యులు శ్రీ పెద్ది రెడ్డి తిమ్మారెడ్డి శ్రీశైల మల్లికార్జునస్వామికి, కుటుంబ సహితంగా వచ్చి మల్లికార్జునస్వామికి, భ్రమరాంబదేవికి అర్చనల చేశారు అమ్మవారికి ఒక బంగారు గొలుసును సమర్పించారు. ఆలయ మర్యాదలతో మంత్రిగారిని దేవస్థానాధికారులు, ధర్మకర్తలు గౌరవించారు. నేడు పాకిస్తాన్ హైకమిషనర్ శ్రీ ఆర్షద్ హుస్సేన్ నేడు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీతో సమావేశమై అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ దగ్గరనుంచివచ్చిన ఒకసందేశాన్ని అందజేశారు.

కచ్ బాధన తీర్పును భారత ప్రభుత్వం పరిపూర్ణంగా, శాంతియుతంగా అమలు జరపగలదన్న ఆశాభావాన్ని శ్రీ అయూబ్‌ఖాన్ తన సందేశంలో వ్యక్తం చేసినట్లు తెలిసింది.

కచ్ తీర్పు పూర్తిగా అమలు

ప్రధాని ఇందిరాగాంధీకి పంపిన లేఖలో అయూబ్ ఆశాభావం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—భారతలోని పాకిస్తాన్ హైకమిషనర్ శ్రీ ఆర్షద్ హుస్సేన్ నేడు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీతో సమావేశమై అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ దగ్గరనుంచివచ్చిన ఒకసందేశాన్ని అందజేశారు.

కచ్ బాధన తీర్పును భారత ప్రభుత్వం పరిపూర్ణంగా, శాంతియుతంగా అమలు జరపగలదన్న ఆశాభావాన్ని శ్రీ అయూబ్‌ఖాన్ తన సందేశంలో వ్యక్తం చేసినట్లు తెలిసింది.

టాటా-అగ్రికో షావెల్‌లు

మీ వుత్తమ కొనుగోలు



మీరు టాటా-అగ్రికో షావెల్‌లు కొన్నప్పుడు మీ సొమ్ముకు సరియైన విలువ పొందుతూ, వుత్తమ సామగ్రిని పొందగలుగుతుంటారు. ఎందుకంటే:

- టాటా-అగ్రికో షావెల్ బ్లేడులను 14 గేజ్‌లు (సుమారు. 2 మిల్లిమీటర్లు) ఎక్కువ స్టాయి టాటా కార్బన్ పుక్కునుంచి రూపొందిస్తారు.
- టాటా-అగ్రికో షావెల్‌లకు నాణ్యమైన లేక డి టైపు పుక్కు క్రమంలో కలిపే ఐలమైన కొయ్య హాండిల్స్ వుంటాయి.
- టాటా-అగ్రికో షావెల్‌లు, యితర టాటావారి సామగ్రికి మల్లే, పుట్టల్లో ప్రతి దశలోను నాణ్యత పరీక్షకు పెట్టటం, 40 సంవత్సరాల విలువైన అనుభవంతో రూపొందించటం జరుగుతోంది.
- టాటా-అగ్రికో షావెల్‌లు చిరకాలం మన్నుతాయి గనుక, అవి చాలా చౌక ధరకు గిట్టుతాయి.

టాటా-అగ్రికో షావెల్‌లను యీక్రింది రకాలలోను, సైజులలోను తయారుచేయటం జరుగుతోంది.

రౌండ్ నోస్	....	బ్లేడ్	1.60 తెజి
స్క్వేర్ నోస్	....	..	1.80 తెజి
..	....	..	2.00 తెజి
పైరింగ్ షావర్ (షార్ట్ బ్లేడ్)	....	..	1.25 తెజి
..	....	..	1.50 తెజి
పైరింగ్ షావర్ (లాంగ్ బ్లేడ్)	....	..	2.00 తెజి

ప్రమాదకరమైన నకళ్ల ప్రమాదాన్ని తప్పించుకోవాలంటే టాటా-అగ్రికో షావెల్‌లను, అనుమతి పొందిన టాటా-అగ్రికో డీలర్లవద్దనుండే పొందండి. తద్వారా మీకు నిజమైన టాటా-ప్రొడక్ట్ లభించే అవకాశం వుంది.

మీ టాటా-అగ్రికో డీలరువద్ద గడ్డపలుగులు, గోతుడుపారలు, సుత్తులు, తదితర వ్యవసాయ సామగ్రులు లభిస్తాయి.

TATA 1868 | అగ్రికో

టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్ వారి విభాగము

ప్రధాన విక్రయకార్యాలయం: 23B, నేతాజీ సుభాస్ రోడ్, కలకత్తా-1

బ్రాంచీలు: అహమ్మదాబాదు . బెంగళూరు . బొంబాయి . ఎర్నాకుళం . జలంధర్ సిటీ . కాన్పూరు . మదరాసు . నాగపూర్ . న్యూ ఢిల్లీ . సికింద్రాబాదు . విజయవాడ

TN-4042 R

ఒక్క బిళ్ళ, మంచినీళ్లు— కమ్మని షర్బతు

ఒక్క పాల్‌టాబ్ బిళ్ళలో

పసందైన పానీయముంది

బుడుబ్... (బిళ్ళ పడవేయండి)

బుస్ బుస్ బుస్... (బుగ్గలేస్తూ కళ్ళముందే పానీయమవుతుంది)

గడగడ-గుటుక్ (కోరికదీర త్రాగండి)

పాల్‌టాబ్ ఒక క్రొత్త షర్బతు-బిళ్ళ. ఒక్క బిళ్ళ గ్లాసులో వడవేస్తే నోరూరే షర్బతుగా మారుతుంది.

మనమారగ, తనివిదీర పానము చేయండి- రసముపిండే రభసలేదు.

చక్కెర లేదనే చిక్కేలేదు. ఒక్క గ్లాసులో ఒక్క బిళ్ళలో వాంఛనీయమైన విటమిన్ సి

కమలాఫలం • అనాస • ద్రాక్ష ఇష్టానుసారం పళ్ళరసం

పిల్లలు-పెద్దలు, రోగులు-స్వస్థులు అందరు ఆనందంగ త్రాగవచ్చు.

ఇంటనైనా, బయటనైనా పెంటనుంచుకొండి.

పాల్‌టాబ్— దప్పిని తీయగ తీర్చుతుంది

బాబ్స్ రయూరీ

గంటల పంచాంగం

శ్రీ క్లవంగనామ సం. మాఘ బహుళ, దశమి 1968 సం. ఫిబ్రవరి 23 శుక్రవారం. శుక్ర: దశమి: సా. 4.26, మూల రా. 9.22, శే. వర్జం: 7.33 వరకు సా. 7.50 మొ. 9.22 వరకు.

1968 సం. ఫిబ్రవరి 24 శనివారం. శని: ఏకాదశి: సా. 2.57, పూ. షా రా. 8.38, వర్జం: ఉ. 6.40 మొదలు 8.13 వరకు. తె. 4.29 మొదలు 6.3వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్.
(మహాభారతము.)

శ్రీ క్లవంగనామ సం. మాఘ బహుళ, దశమి శుక్రవారం

కచ్ అవార్డు

—:o:—

ఫిబ్రవరి 19 వ తారీఖున అంతర్జాతీయ ట్రిబ్యునల్ తన అవార్డును ఇచ్చింది. ఈ అవార్డు ప్రకారం కచ్ బాడవలో భారత పాకిస్తాన్‌ల మధ్య వివాదగ్రస్తంగా తయారైన ప్రాంతంలో దాదాపు 10 వ వంతు భూభాగాన్ని ఆ ట్రిబ్యునల్ ఈ అవార్డులో పాకిస్తాన్‌కు ఇచ్చింది. అద్భుత వివాదానికి గురియైన ప్రాంతం మొత్తం 3500 చదరపు మైళ్ళ దాకా ఉంది. ఈ మొత్తం ప్రాంతంలో దాదాపు 350 చదరపు మైళ్ళ ప్రాంతాన్ని మాత్రమే పాకిస్తాన్‌కు ఆ అవార్డులో ఇవ్వడం జరిగింది.

ఇప్పుడు ఈ అవార్డును ఇవ్వడంలో న్యాయశాస్త్ర సంబంధమైన విషయాలకన్నా, రాజకీయ విషయాలకు ప్రాముఖ్యం ఇవ్వడం జరిగిందని వాదిస్తున్నవాళ్లు కనిపిస్తున్నారు. ఇది నిజం కూడా కావచ్చు. కచ్ అవార్డులో అటువంటి రాజకీయ ప్రస్తావన కూడా కొంత ఉంది. అయితే ఈ వ్యవహారంలో న్యాయ సూత్రాలతో పాటు రాజకీయ వ్యవహారాలు కూడా సంవలనం చెంది ఉన్నాయన్న విషయాన్ని కాదని ఎవ్వరూ అనలేరు. అయినా ఇప్పట ఆ ప్రస్తావన తప్పే అనుకున్నా, ఆ ఇచ్చిన అవార్డులో ప్రమరితమైన అంశాలలో అట్లా చేసిన సూచన కూడా ఉంది. ఒక తిగా దాను ఒక ట్రిబ్యునల్ తీర్పుకు పంపినప్పుడు అంతా మనకు అనుకూలంగా జరుగుతుంది అనుకొనడమే తప్పు. అట్లా అనుకొనడంవల్ల కొంత క్లేశం సంభవం అవుతుంది. అబువంటి క్లేశాలను అప్పటే త్రుంచివేసుకోవాలి. లేకపోతే అవి పెద్ద సమస్యల క్రింద రూపొంది ఇంకా ఎక్కువ క్లేశాలకు దారి తీస్తాయి.

ఇట్లా ఎన్ని విధాలుగా మాచినా, కచ్ బాడవ వ్యవహారంలో అతర్జాతీయ ట్రిబ్యునల్ ఇచ్చిన అవార్డును అది ఎంత అసంతృప్తికరంగా ఉన్నప్పటికీ, ఆమోదించడమే యోగ్యమైన పద్ధతిగా తోస్తున్నది.

రాజ్యసభలో కచ్ అవార్డును గురించి నిష్కర్ష సమీక్ష వెలయించిన శ్రీ చాగ్లా కూడా తమ ఆ ప్రసంగంలో ఒకచోట. "ప్రభుత్వంవారు గనుక అంతర్జాతీయ నీతి సూత్రాలను ప్రమాణంగా పురస్కరించుకొని ఈ అవార్డును ఆమోదించడం అవసరమని తేల్చుకొనేటట్లయితే, అది ఎంతటి విచారకరమైన విషయం అయినప్పటికీ-ఆ అవార్డును ఆమోదించి తీరవలసిందే"నని అన్నారు. అదే ఇక్కడి అసలు సమస్య. ఈ వ్యవహారాన్ని మంచిలోమంచి తేల్చుకోగలగడం సాధ్యమేయితే, ట్రిబ్యునల్‌కు నివేదించడంఅన్న సమస్యేరాదు. అటువంటి సమస్యవచ్చి, అట్లా కానిప్పుడు, ఆ అవార్డు ఎటువంటిదిఅయినా, దానిని ఆమోదించడమే నీతి; రాజనీతి కూడాను.

ప్రధానితో ఈ వ్యవహారంపై మాట్లాడ్డానికి నిరాకరించి ఉన్నారు. దీనినిబట్టి దేశంలోని ప్రతిపక్షాలలో జనసంఘం, సంయుక్తసోషలిస్టుపార్టీ,ఇంకా మరికొందరు ఎవరో తప్ప దాదాపు తక్కిన పార్టీలన్నీ ఈ అవార్డు ఆమోదాన్ని అంగీకరించినట్లు స్పష్టపడుతున్నది. పాకిస్తాన్ అప్పుడే ఆ అవార్డును ఆమోదించి, "మీరు ఏమి చేస్తారు?" అని భారత దేశాన్ని ప్రశ్నిస్తూఉంది. ఇది అంతర్జాతీయ ట్రిబ్యునల్ ఇచ్చిన అవార్డు కావడం, ఆ అవార్డును ఉభయపక్షాలు విధిగా ఆమోదిస్తాయన్న ఏర్పాటు ఉండి వుండడం మొదలైన కారణాలను పురస్కరించుకొని, ఇప్పుడు ఈ అవార్డును కాదనవలసిందని సలహా ఇస్తున్నవారు దేశంలో యొక్క శ్రేయస్సుకోరే అట్లా చేస్తున్నారా? లేక రాజకీయ ప్రయోజనాలను దృష్టించి ఆలోచిస్తున్నారా? అని ప్రశ్నించవలసివస్తున్నది.

ఈ అవార్డు మూలంగా భారత ప్రభుత్వం ఇరుకునపడిన మాట నిజమే. అదే విధంగా ఈ అవార్డు మూలంగా భారత దేశానికి అన్యాయం జరిగిందని కూడా అనుకుందాం. అయితే వివాదాన్ని ఒక ట్రిబ్యునల్‌కు పంపించే ముందు ఆ ట్రిబ్యునల్ ఇచ్చే అవార్డు ఎటువంటిదైనా దానిని ఆమోదిస్తాము అని మాట ఇచ్చి ఉన్న అనంతరం, ఆ మాటను ఇప్పుడు తప్పడం మర్యాద అవుతుందా? దేశానికి ప్రతిష్ఠను తెచ్చి పెడుతుందా? ఈ విషయాన్ని గూడా ఈ సందర్భంలో ఆలోచించవలసి ఉంది. ఇంతకీ ఈ వివాదంలో అంతర్జాతీయ ట్రిబ్యునల్ పాకిస్తాన్ వాదాన్ని గూడా ఆమోదించలేదు. ఆ వాదాన్ని ట్రిబ్యునల్ ఆమోదించి ఉంటే, పాకిస్తాన్‌కు 3500 చదరపు మైళ్ళ భూమిని దత్తంచేసి, 24 వ అనుచ్ఛేదం ఆధారంగా సరిహద్దులను నిర్ణయించవలసి ఉండేది. ఇప్పుడు అట్లా జరగడం లేదు. పాకిస్తాన్‌కు అల్ప ప్రాంతం మాత్రం కేటాయించబడింది. ఇందులో భౌగోళిక స్థితిగతులను గురించి కూడా ఆ ట్రిబ్యునల్ చూచింది. అది ఇచ్చిన అవార్డులో ప్రమరితమైన అంశాలలో అట్లా చేసిన సూచన కూడా ఉంది. ఒక తిగా దాను ఒక ట్రిబ్యునల్ తీర్పుకు పంపినప్పుడు అంతా మనకు అనుకూలంగా జరుగుతుంది అనుకొనడమే తప్పు. అట్లా అనుకొనడంవల్ల కొంత క్లేశం సంభవం అవుతుంది. అబువంటి క్లేశాలను అప్పటే త్రుంచివేసుకోవాలి. లేకపోతే అవి పెద్ద సమస్యల క్రింద రూపొంది ఇంకా ఎక్కువ క్లేశాలకు దారి తీస్తాయి.

ఇట్లా ఎన్ని విధాలుగా మాచినా, కచ్ బాడవ వ్యవహారంలో అతర్జాతీయ ట్రిబ్యునల్ ఇచ్చిన అవార్డును అది ఎంత అసంతృప్తికరంగా ఉన్నప్పటికీ, ఆమోదించడమే యోగ్యమైన పద్ధతిగా తోస్తున్నది.

రాజ్యసభలో కచ్ అవార్డును గురించి నిష్కర్ష సమీక్ష వెలయించిన శ్రీ చాగ్లా కూడా తమ ఆ ప్రసంగంలో ఒకచోట. "ప్రభుత్వంవారు గనుక అంతర్జాతీయ నీతి సూత్రాలను ప్రమాణంగా పురస్కరించుకొని ఈ అవార్డును ఆమోదించడం అవసరమని తేల్చుకొనేటట్లయితే, అది ఎంతటి విచారకరమైన విషయం అయినప్పటికీ-ఆ అవార్డును ఆమోదించి తీరవలసిందే"నని అన్నారు. అదే ఇక్కడి అసలు సమస్య. ఈ వ్యవహారాన్ని మంచిలోమంచి తేల్చుకోగలగడం సాధ్యమేయితే, ట్రిబ్యునల్‌కు నివేదించడంఅన్న సమస్యేరాదు. అటువంటి సమస్యవచ్చి, అట్లా కానిప్పుడు, ఆ అవార్డు ఎటువంటిదిఅయినా, దానిని ఆమోదించడమే నీతి; రాజనీతి కూడాను.

కచ్ ట్రైబ్యూనల్ తీర్పు

తిరస్కరిస్తే తీవ్ర పరిణామాలు

భారత్‌కు పాకిస్తాన్ రేడియో హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

కచ్‌పై అంతర్జాతీయ ట్రైబ్యూనల్ తీర్పును తిరస్కరించరాదని పాకిస్తాన్ నేడు భారత్‌కు హెచ్చరిక చేసింది. ఆ ప్రాంతంలో మూడు వందలకు పైగా చదరపు మైళ్ళ భూభాగం పాకిస్తానీకు చెందుతుందని ట్రైబ్యూనల్ తన తీర్పులో పేర్కొన్నది.

ట్రైబ్యూనల్ పాకిస్తాన్‌కు కేటాయించిన ప్రాంతాలను అప్పగించడానికి భారత్ నిరాకరించినట్లయితే మరొక 'వక్రతమైన పరిస్థితి" ఏర్పడటం తథ్యమని పాకిస్తాన్ రేడియో తెలియజేసింది.

"వివాదాన్ని తిరుగతోడవద్దనీ, యేలాంటి సందేహాలు, పరతులు లేకుండా పాకిస్తాన్ సద్భావానికి తగ్గట్టుగా వ్యవహరించవలసిందని భారతీయ అధికారులకు విజ్ఞప్తి చేయడం మినహా ఈ దశలో మనం చేయగలిగిందేదీ లేదు. అట్లాకాక మరే మార్గం త్రొక్కినా, తీవ్ర పరిణామాలు కలుగుతాయి. ఉద్రిక్తపూరితంగా ఉన్న ప్రస్తుత వాతావరణంలో ఉభయదేశాలు అట్టి పరిణామాలకు తట్టుకోలేవు" అని కూడా పాకిస్తాన్ రేడియో వ్యాఖ్యానించింది.

సాయంత్రం వార్తా ప్రసారం అయ్యాక పాకిస్తాన్ రేడియో ఈ వ్యాఖ్యానం చేసింది. ఇలాంటివాటిని అధికారుల వ్యాఖ్యలుగ పరిగణించడం పరిపాటి, మంత్రుల స్థాయితో జరిగే ఆలోచనలు వీటిలో వెల్లడి అవుతాయి.

కచ్ ట్రైబ్యూనల్ తీర్పునకు వ్యతిరేకంగా భారత్‌లో "సామూహిక" ప్రదర్శనలు జరిగాయని రేడియో తెల్పింది. 'ఈ సమస్యపై భారతప్రధాన మంత్రి రాజీనామా చేయాలని కూడా కొందరు ఆగ్రహావేశభరితులై కోరారు. ఇది భారత్‌కు అమానుషకరమని కొందరు భారతీయులు భావిస్తున్నారు" అని వివరించింది.

పాకిస్తాన్‌రేడియో ఇంకా ఇలా వ్యాఖ్యానించింది: "భారతదేశంలోనే కొన్నితీర్పులను, ఒప్పందాలను గిట్టలేకుండా తిరస్కరించింది. పాక్‌పరివృత భూభాగాలను పాకిస్తాన్ భారత్‌కు అప్పగించినప్పటికీ, బెరుబారీని పాకిస్తాన్‌కు ఇంతవరకుభారత్‌అప్పగించలేదు. అంతర్జాతీయ ట్రైబ్యూనల్‌భారత్‌కుకేటాయించిన ప్రాంతాలను పాకిస్తాన్‌కు అప్పగించడానికి తిరస్కరించి భారత్ ఇప్పుడుకూడా అలాగచేస్తే మళ్లీ వక్రతమైన పరిస్థితి ఏర్పడటం తథ్యం.

"1965 ఏప్రిల్ మాసములో భీషణ పోరాటం సంభవించిన పెక్కు ముఖ్యమైన ప్రాంతాలు పాకిస్తాన్‌కుచెందుతాయని ట్రైబ్యూనల్ తీర్పు ఇచ్చింది. భారత దేశం అక్రమంగా ఆక్రమించిన ఆ ప్రాంతాలను పాకిస్తాన్ ఇప్పుడు స్వాధీనం చేసుకోవలసి ఉన్నది."

కచ్‌బాడవలోకి పాకిస్తాన్ తన సైన్యాలను తరలిస్తున్నదనీ, భారత భూభాగాన్ని ఆక్రమించుకోదలచిందనీ వెలువడిన వార్తలను "విద్వేషపూరిత వదంతులు"గా పాక్ రేడియో అభివర్ణించింది.

ట్రైబ్యూనల్ తీర్పు నమోదించి పాకిస్తాన్‌కు చెందవలసిన ప్రాంతాలనుంచి, భారత దేశం మూడు మాసాలలోగా ఖాళీచేయాలని, ఆ ట్రైబ్యూనల్‌లోని పాకిస్తానీ ప్రతినిధి నిన్న లాహోర్‌లో చెప్పారు.

1965లో పోరు విరమణ ఒప్పందంక్రింద పాకిస్తాన్ ఈ ప్రాంతాల నుంచి ఖాళీచేసి, ట్రైబ్యూనల్ తీర్పుకు అవకాశం కల్పించిందనీ, ఒప్పందానికి తాను కట్టుబడి ఉన్నట్టు పాకిస్తాన్ ఈ విధంగా నిరూపించుకున్నదనీ ఆయన వివరించారు.

లోక్‌సభలో చర్చ అనంతరమే నిర్ణయం

కేంద్ర మంత్రివర్గంపై ప్రతిపాదించబడిన విశ్వాసరాహిత్య తీర్మానంపై చర్చ అనంతరమే కచ్‌పై అంతర్జాతీయ ట్రైబ్యూనల్ తీర్పు విషయంలో భారత ప్రభుత్వం తన నిర్ణయాన్ని ప్రకటించగలదనుకుంటున్నారు.

మూడువందలపుటల మేరకుగల ఈ తీర్పును న్యాయశాఖనిపుణుల ఇప్పుడు పరిశీలిస్తున్నారు.

నిన్న పార్లమెంటు కాంగ్రెసు పార్టీలో కొనసాగిన చర్చల తీరునబట్టిచూస్తే, ట్రైబ్యూనల్ తీర్పును ప్రభుత్వం ఆమోదిస్తుందని చెప్పవచ్చు. స్వర్గీయ ప్రధాన మంత్రి లాల్‌బహదూర్‌శాస్త్రి ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టాలని నిన్నటి సమావేశంలో ప్రసంగించిన సభ్యులు అభిప్రాయపడ్డారు.

తీర్పును తిరస్కరించాలి : లిమాయే, వాజ్‌పాయ్ విజ్ఞప్తి

దేశశ్రేయస్సుదృష్ట్యా కచ్ ట్రైబ్యూనల్ తీర్పును తిరస్కరించవలసిందని ప్రధాన మంత్రికి విజ్ఞప్తి చేస్తూ, ఎస్. ఎస్. పి నాయకుడు శ్రీ మధులిమాయే, జనసంఘం నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజపాయ్, సమిష్టిగా ఒక లేఖవ్రాశారు.

తీర్పును తిరస్కరించకపోయినట్లయితే దాని అమలును తాము ప్రతిఘటించగలమని కూడా వారు తెలియజేశారు.

ట్రైబ్యూనల్ తనకునివేదించబడిన పరిశీలనాంశాలకు మించి తీర్పు ఇచ్చిందనీ, న్యాయశాస్త్ర దృష్టితో కాక, రాజకీయ దృష్టితో 300 చదరపు మైళ్లకు పైగా భారత్ భూభాగాన్ని పాకిస్తాన్‌కు ఇచ్చివేసిందనీ నాయకులిద్దరూ పేర్కొన్నారు.

రాయలసీమ పర్యటనం

(1 వ పేజీ తరువాయి)

ప్రాంతాలలో వర్షాభావ పరిస్థితిముడిపెట్టకుండా, రాయలసీమకు ప్రత్యేకపథకం చేపట్మాలన్న సభ్యుల అభిప్రాయంతో ముఖ్యమంత్రి ఏకీభవిస్తూ, రాయలసీమ కరవుకు ఒక చరిత్ర వున్నదని, ఈ పరిస్థితిని తొలగించి రాయలసీమను సస్యశ్యామలం చేయడానికి రాష్ట్రప్రణాళికలో చర్యలు తీసుకొనడం సాధ్యమవుతుందని కేంద్రప్రభుత్వానికి స్పష్టంచేసి ఉన్నామని స్పష్టీకరించారు.

ఇతరప్రాంతాలలో క్రామపరిస్థితులనివారణకుగాని, రాయలసీమ కరువునుగూర్చిగాని రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు కేంద్రమంచి తగిన ఆర్థిక సహాయాన్ని పొందలేకపోవడానికి రాష్ట్ర నాయకత్వమొక్క లోపమా అని ప్రతిపక్ష సభ్యులు పలువురు ఆగ్రహావేశాలతో ప్రశ్నించారు.

రాష్ట్రంలో ఏవేవి కరువు ప్రాంతాలు, ఏవేవి క్రామ ప్రాంతాలుగా ప్రభుత్వం పరిగణించిందో వివరించాలని కొందరు సభ్యులు పట్టిడి చేయగా, వివరాలను తాము త్వరలో సభముందు పెట్టగలమని మంత్రి చెప్పారు.

తూర్పు జర్మనీ గుర్తింపు

విమానం క్యూబాకు మళ్లింపు

ఫ్లారిడా మీదుగా ప్రయాణం చేస్తూ ఉండగా ఒక వ్యక్తి దుస్సాహసం

న్యూయార్క్, ఫిబ్రవరి 21: ఫ్లోరిడా మీదుగా బలవంతంమీద ఎగిరి, 109 మంది ప్రయాణికులు గల ఒక అమెరికన్ విమానం నేడు క్యూబాలోని హవానాలో సురక్షితంగా దిగింది.

డెల్టా ఏర్‌లైన్స్ సంస్థకు చెందిన యీ విమానంలో102మంది ప్రయాణికులున్నారు. వారు సురక్షితంగా వున్నారు. విమానం ఆకాశంలో ప్రయాణం చేస్తూ వుండగా తుపాకీ గురిపెట్టి ఒక వ్యక్తి విమానం పైలట్‌ను బెదిరించి దారి మళ్ళించాడని తెలుస్తోంది.

ఈ అటకాయింపు వ్యక్తి తుపాకీని ఒక 'ఏర్ హెస్టెస్'కుగురిపెట్టి ఆమెను పైలెట్ కాబిన్‌లోనికి తీసుకుపోమ్మని బెదిరించాడు.

అక్కడ పైలట్ జె. డి. గెయిసీని, హవానాలోని రాంబోబాయిరాస్ విమానాశ్రయం దిక్కు నడపమని ఆదేశించాడు. హవానాలో వున్న స్విట్జర్లాండ్ రాయబార కార్యాలయం అక్కడి అమెరికన్ వ్యవహారాలను చూస్తోంది. అమెరికా విదేశాంగశాఖ స్విస్ రాయబార కార్యాలయాన్ని యీ విమానం వెంటనే విడుదల అయ్యేటట్లు చూడమని కోరింది. ఈ అటకాయింపు వ్యక్తి విమానంలో 'టాంపా'పట్ట ప్రవేశించాడు. విశాగోనుంచి మియామి తీరానికి యీ విమానం ప్రయాణం చేస్తున్నది.

—:o:—

మాస్కో, ఫిబ్రవరి 22: సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లియొనిడ్ బ్రెజ్నేవ్ నాయకత్వాన సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధివర్గం నిన్న ప్రాగ్ చేరుకున్నది.

తూర్పు జర్మనీ అమెరికన్

వెనజూలాలో పియర్సన్ ప్రభుత్వానికి గడ్డు స్థితి

విశ్వాస తీర్మానంపై చర్చకు కామన్స్‌సభ తిరస్కృతి: రాజీనామాకై ప్రతిపక్షం విజ్ఞప్తి

ఆట్వా, ఫిబ్రవరి 22: తన ప్రభుత్వంపై విశ్వాసం ప్రకటించ వలసిందిగా కోరుతున్న తీర్మానాన్ని కెనడా ప్రధాని లెస్టర్ పియర్సన్ నిన్న కామన్స్ సభలో ప్రతిపాదించారు. కాని ఆ తీర్మానాన్ని సభవారు చర్చించడానికి నిరాకరించిన ఫలితంగా సమావేశం వాయిదాపడింది.

తీర్మానంపై వోటింగు జరగడానికి వీలేదని ప్రతిపక్షనాయకులు వాదించారు కామన్సు సభవారు ఏకగ్రీవంగా ఆమోదించనిదే తీర్మానాన్ని చర్చకు తీసుకొనడానికి వీలు లేదు.

గతసోమవారంనాడు ఆదాయం పన్ను సర్చార్జి బిల్లుపై వోటింగు జరిగిన సందర్భంలో ప్రభుత్వం వోడిపోయింది. తత్ఫలితంగా ప్రభుత్వం పతనం కాకుండా నివారించడానికి ప్రధానమంత్రి విశ్వాస తీర్మానం ప్రతిపాదించ నిశ్చయించారు.

అధికార పక్షమైన లిబరల్‌పార్టీ బిల 84-82 వోట్ల లేదాలో విగిపోవడం యాదృచ్ఛికంగా జరిగినసంఘటన మాత్రమేనని వోటింగు జరిగిన సమయంలో 46 మంది సభ్యులు హాజరై లేరని పియర్సన్ పేర్కొన్నారు.

కెనడాలో మూడు పెద్దపార్టీ అయిన కన్సర్వేటివ్‌పార్టీ నాయకులు, న్యూడెమొక్రాట్‌లు, లిబరల్ ప్రభుత్వం గద్దె దిగాలని, సాధారణ ఎన్నికలు జరపాలని గట్టిగా వాదించారు.

లిబరల్స్ గద్దె దిగేందుకు పార్లమెంటుకు చెందిన అని కమిటీలను బహిష్కరించగలమని ప్రతిపక్షం బెదరించింది.

ప్రభుత్వం విశ్వాసతీర్మానంపై కూడా వోడిపోతే రాజీనామా చేయగలదని ప్రధాని పునరుద్ఘాటించారు.

విశ్వాస తీర్మానంపై వోటింగు జరిగితే లిబరల్స్ తమ పార్టీకి చెందిన 130 మంది సభ్యులను పిలుస్తారు. కన్సర్వేటివ్‌లు95మంది, న్యూ డెమొక్రాట్స్ 22 మంది వున్నారు. పోగా క్రెడిటిస్టుపార్టీకి ఎనియిది స్థానాలు, సోషల్ క్రెడిటిస్టుపార్టీకి నాలుగుస్థానాలు, ఇండిపెండెంట్లు ముగ్గురువున్నారు.

యు.పి. రాజకీయపరిణామాలు

మధ్యంతరపు ఎన్నికలు

ఢిల్లీలో కాంగ్రెస్ నాయకుల విభిన్న ధోరణులు: లక్నోలో గవర్నరు చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 : ఉత్తరప్రదేశ్ రాజకీయ పరిణామాలను, కాంగ్రెసుపార్టీ అనుసరించదగిన వ్యూహాన్ని నిర్ణయించడానికి గాను కేంద్ర కాంగ్రెస్ నాయకులు జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు.

ఇప్పటి పరిస్థితినిబట్టి, కాంగ్రెస్ వర్గాలలో రెండురకాల భావాలు వున్నాయి. ప్రత్యామ్నాయ మంత్రివర్గ నిర్మాణానికి కాంగ్రెసు ప్రయత్నించడంకంటె, మధ్యంతరపు ఎన్నికలకు సిద్ధపడడం మంచిదని కొందరు భావిస్తున్నారు. మంత్రివర్గనిర్మాణానికి కాంగ్రెస్‌కు గల అవకాశాలను వదులుకొనరాదని మరికొందరు పరిశీలిస్తున్నారు.

యు. పి. సంయుక్త విధాయకదల్ నాయకుడుగా శ్రీ రామచంద్ర వికల్ ఎన్నికను ఆ దల్ భాగస్వాములైన సోషలిస్టు, రిపబ్లికన్, ప్రజా సోషలిస్టు, స్వతంత్ర, భారతీయ క్రాంతిదల్, కమ్యూనిస్టుపార్టీలు, ఇండిపెండెంట్లు వ్యతిరేకించడంవల్ల, కాంగ్రెస్ పార్టీకి మంత్రివర్గ నిర్మాణానికిగల అవకాశాలు పెరగగలవన్న ఆశాభావం కొందరికి కలిగింది.

శ్రీ వికల్‌కు వ్యతిరేకత

ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెసేతర ప్రభుత్వం కొనసాగే అవకాశాలు దాదాపుగా లేనట్లేనని లక్నో నుంచి పి.టి.ఐ. విలేకరి వ్రాస్తున్నాడు సంయుక్త విధాయకదల్ నాయకత్వాన్ని తిరిగి స్వీకరించడానికి శ్రీ చరన్‌సింగ్ నిరాకరించడం, మరొక నాయకుడుగా ఎన్నికైన శ్రీ రామచంద్ర వికల్‌ను విధాయకదల్‌లోని పెద్ద పక్షాలు కాదనడంవల్ల ఇలాంటి భావం ఏర్పడుతున్నది.

ఒక్క జనసంఘం మాత్రమే శ్రీ వికల్ నాయకత్వాన్ని బలపరుస్తున్నది.

గవర్నర్ సమాలోచనలు

ఈలోగా రాజకీయంగా రాష్ట్రంలో నిజ పరిస్థితులను తెలుసుకొనడానికిగాను గవర్నర్ శ్రీ గోపాలరెడ్డిగారు లక్నోలో వివిధ పార్టీల నాయకులతో సమాలోచనలు ప్రారంభించారు.

భారతీయ క్రాంతిదల్ నాయకులు గవర్నరును కలుసుకొని శ్రీ వికల్ ఎన్నికకు తమపూర్తి అంగీకరించదని చెప్పినట్లు తెలుస్తున్నది.

సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఉగ్రసేన్ గవర్నరుసుకలుసుకొని తాము వంకా సంయుక్త విధాయక్‌దల్‌లో వున్నట్టు శ్రీ వికల్ నాయకత్వం పట్ల విశ్వాసాభిప్రాయం వున్నట్టు తెలియజేశారట.

యు. పి. కాంగ్రెసు సంఘ అధ్యక్షుడు శ్రీ కమలాపతి త్రిపాఠి, శాసనసభా పక్షం నాయకుడు శ్రీ సి. బి. గుప్త కూడా గవర్నర్‌ను కలుసుకొని గంటసేపు సమాలోచనలు జరిపారు. శ్రీ గుప్త ఏలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో సుస్థిరమైన మంత్రివర్గం ఏర్పడగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

జనసంఘ నాయకుడు, ఉపముఖ్యమంత్రి శ్రీ రామ్‌ప్రకాశ్ కూడా గవర్నరును కలుసుకున్నారు. రాష్ట్రంలో కొత్త మంత్రివర్గ నిర్మాణానికి గాను త్వరపడి తాను ఎవ్వరినీ ఆహ్వానించదలచలేదని, రాజకీయ పరిస్థితి స్పష్టపడేవరకు వేచివుండదలచామని గవర్నర్ తనతో చెప్పినట్టు శ్రీ ప్రకాశ్ విలేకరులకు తెలియచేశారు.

యు. పి. వితవాద కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ కాశీశంకర్ శుక్లా నేడొక ప్రకటన చేస్తూ, సంయుక్త విధాయకదల్ నాయకుడుగా అందరికీ నచ్చిన వ్యక్తి లభించనందున, జనసంఘం దురుద్దేశాలతో వ్యవహరిస్తున్నందున రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వ స్థానానికి సుధ్యంతర ఎన్నికలు అక్కరేటి పరిష్కారమార్గం కాగలదని స్పష్టంచేశారు.

సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ రామస్వరూప్‌వర్మ ఒక ప్రకటనచేస్తూ, జనసంఘం అందులోను ఉపముఖ్యమంత్రి శ్రీ రామ్‌ప్రకాశ్—కుతంత్రాలవల్లనే యు. పి. లో సంయుక్తవిధాయకదల్ ప్రభుత్వం విఘటనైనదని ఆరోపించారు.

తూర్పు పాకిస్తాన్ ధర్మం : 25

రచన: శ్రీ హరీ బిషప్

గుండెగల దొంగ



పోస్టర్:— రైలు ఆపడంవల్ల ఏమిటి లాభం? బండిలోకి ఆ స్టేషన్‌దాకా నడవాలి వుంటుంది. ఇంకో పది నిముషాల్లో 'లిటిల్ బెండ్'లో వుంటా . అక్కడికి చేరే దాకా ఎందుకు ఆగకూడదు?

డిప్లార్: — "లిటిల్ బెండా?" అంటే అవును. అక్కడ్నుంచి టెలిగ్రాం ఇవ్వవచ్చు. షరీఫ్ జాన్సన్‌దగ్గర నుంచ్నే అడిగి బండులేర వస్తా.

రైలు నిమిష నిమిషానికి ముందుకు పోతూంది. వెస్ మార్టిన్ దిగా కూడా వృథా చేయడంలేదు. డడ్జ్‌సిటికి వెళుతున్నాడు. వెళుతూ ఇల్లా అనుకున్నాడు.... దేనే వ్యాధస్థానంలో వున్నాను. అప్పుడు ఏం చేస్తాను? డడ్జ్‌సిటికి ఒక తంతెవుంటాను. కాబట్టి నేను డడ్జ్‌సిటిలో ప్రవేశించకూడదు. నేను రైలు ఆగాక, చెస్టర్‌ను కూడ ఏమన్నా చేయమని పంపిస్తా. చేయవలసి రావచ్చు.

ఇంజనీర్లకు ఉపాధి కల్పన

(1 వ పేజీ తరువాయి)

తేదీ వరకూ కొనసాగించడం జరుగుతుంది. తయారీలోఉన్న పథకాలపై పరిశీలన జరిపేందుకు అదనపు సిబ్బందిని నియమించారు.

వెంటనే ఉపాధి కల్పించగల కొన్ని పనులకు ఇంజనీరింగు సిబ్బంది సంఘాలు సాంత పెట్టుబడి సమకూర్చుకోగలిగితే, ఎర్నెస్ట్‌మనీ డిపాజిట్, సెక్యూరిటీ డిపాజిట్ వంటి వాటిని కోరడం మాని, మినహాయింపు సడుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం సంసిద్ధంగా వున్నదని మంత్రి చెప్పారు.

ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉండటంవల్ల రోడ్లు, భవనాల నిర్మాణం వంటి పెక్కు పనులను చేపట్టడం జరుగలేదని, కాని ప్రాజెక్టులు పూర్తి అయినవని, దీనివల్ల సాంకేతిక సిబ్బందిని తగ్గించవలసి వచ్చిందని ముఖ్యమంత్రి వివరించారు.

ఉద్యోగాలనుంచి తీసివేయబడిన సిబ్బందిలో సుమారు మూడువేలమంది ఇంజనీరింగు పట్టభద్రులు. ఏడువేలమంది డిప్లమా పొందిన వారు ఉన్నారు.

ప్రస్తుతం అమలు అవుతున్న పథకాలకు మంజూరైన ద్రవ్యాభావంవల్ల చేపట్టని పథకాలకు సంబంధించిన పరిశీలన పూర్తిచేసి డిజైన్లకు తుదిరూపం ఇవ్వడం, సవివరమైన అంచనాలు తయారు చేయడం జరగాలనికూడా ప్రభుత్వం నిర్ణయించింది. పదివేలకు పైబడిన జనాభాగలపట్టణాలలోనూ, అంటువ్యాధులు లేకిగా ప్రబలే ప్రాంతాలలోనూ, అనావృష్టి ప్రాంతాలలోనూ మంచి నీటి సరఫరా పథకాలను అమలుచేసే విషయమై పరిశీలన జరుగుతోంది.

ట్రైలేటు నిర్మాణాలు అర్హతగల ఇంజనీర్ల పర్యవేక్షణలో జరగాలని నిర్బంధించే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

అంతేకాక ప్రభుత్వ రికార్డు నిమిత్తం చెరువుల, పిటిపారుదల ప్రాజెక్టుల పుట్టు పూర్వోత్తరాలను వివరించే పత్రాలు తయారు చేయవలసిందనికోరి,కొందరికి ఉద్యోగావకాశాలు కల్పించటం జరుగుతుంది.

ఇంజనీరింగు సిబ్బందిని ఉద్యోగాల నుంచి తొలగించడంపై వచ్చే నెల మొదటి వారంలో ప్రత్యేకించి చర్చ జరుగుతుంది. పలువురు ప్రతిపక్ష సభ్యుల అభ్యర్థనపై అందుకు కొంత సమయం కేటాయించడానికి సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అంగీకరించారు.

క్రీడారంగం:

న్యూజిలాండ్ 3 వికెట్లకు 273

క్రైస్ట్‌చర్చ్, ఫిబ్రవరి 22: భారత—న్యూజిలాండ్ క్రికెట్ జట్లమధ్య యిక్కడ ప్రారంభమైన రెండవ టెస్టులో ప్రత్యర్థి జట్టు భారత్‌పై 273పరుగులుసాధించింది. ఈ స్కోరు సాధించడంలో న్యూజిలాండర్‌లు మూడు వికెట్‌లు మాత్రం నష్టపోయారు.కాప్టెన్ గ్రాహం డవులింగ్ 135 పరుగులు అజేయంగా సాధించాడు.

భారత క్రికెట్‌జట్టు నాయకుడు మన్సూర్ అలీ పటౌడీనవాబు టాస్ గెల్చి, వచ్చగా కనపడుతున్న క్రీడాస్థలి మీద దురభిప్రాయపడి న్యూజిలాండ్ జట్టును బ్యాటింగ్‌కు పంపి, తాను బవులర్‌లతో

★ చిత్ర సమీక్షలు ★

పాలమనసులు

'ఫలానా చిత్రానికి ఫలానా వారి బాజా' అయితే చిత్రం విజయవంతమవుతుంది. చిత్రాలు విజయవంతం కావడానికి బాజా తప్పక సాయపడుతుంది.'' అని ఇటీవల కొందరు చలన చిత్ర పితామహులు ఇష్టాగోష్ఠిలో బయల్పడింది.

గౌరీ ప్రొడక్షన్సువారు ఒక తరహా చిత్రాలను ప్రజలకి అందించుట చేశారు. ఇప్పుడు ప్రయోగాత్మకమైన ''పాలమనసులు' చిత్రాన్ని ధైర్యంగా ప్రజల ముందుంచారు. వ్యాపార దృష్ట్యా వారి కృషి గణనీకృతమయినా కాకపోయినా—చిత్రజగత్తులో సుస్థిరమైన కీర్తిని దక్కించుకున్నారు.

విరిసిన ప్రేమకు అతకరం ఎప్పుడు తరమూ కాదు అనే సత్యాన్ని ఎంతో చక్కగా చెప్పిన చిత్రం ''పాలమనసులు''. గుమ్మడి, పండరీబాయి దంపతులకు జమున ఒక్కనాడొక్క కుమార్తె. వారి సర్వస్వం మనేశారు రావికొండలరావు. ఆతని కూతురు రమాప్రభ. అల్లుడు కాని అల్లుడు చలం. హరనాథ్ విదేశాలకి వెళ్లే తలంపులో స్కాలర్‌షిప్‌ను కోరుతూ గుమ్మడి దగ్గరకు వస్తాడు. పండరీబాయి అతనిని జమున ప్రక్కగా పూహించుకుని ముచ్చట పడుతుంది. ఆ ముచ్చట ముళ్ళు వేయించేదాకా పోతుంది. హరనాథ్ విదేశాలకి వెళ్ళడం ముఖ్యం గనుక, వచ్చాక పెళ్ళి అంటాడు. అతని తల్లి దండ్రులు మిక్కిలిడేని, ఛాయాదేవి కూడా అందుకు అంగీకరిస్తారు. హరనాథ్ విదేశాలలో వుండగానే గుమ్మడికి మరో పిల్లవాడు కలుగుతాడు. దానిలో కథ తారుమారు అవుతుంది. ఆస్తి చేజిక్కుకుండాపోతుందని హరనాథ్ తల్లి

లిక్కి శంకరయ్యలో రామారావు

దండ్రులు అతని మనస్సు విరిచేస్తారు. జమునని పెళ్ళి చేసుకోనంటాడు హరనాథ్. అంతరార్థం గ్రహించిన జమున ఆశలు కూలిపోతాయి. అయినా కొంత మాత నుంచి పడిపోయిన హరనాథ్‌కి ఆమె సేవచేస్తుంది. ఆ సేవలో హరనాథ్ కళ్ళు విచ్చుకుంటాయి. జమునని మనస్ఫూర్తిగా ప్రేమిస్తాడు. సమయం మించి పోయిన కారణంగా జమున హృదయంలో అతనికి స్థానం లభించిందా? లభిస్తుందా? ఇదే ప్రశ్న. ఈ శేషప్రశ్నతో చిత్రం ముగుస్తుంది.

కథ, ఆంధ్రసచిత్ర వారపత్రికలో పాలుకుంటి ''పెండిపబ్బు''గా ప్రకటమైనదే.

జమున పాత్రని మలచడంలో నిర్మాతలు దర్శకుడు తీసుకున్న జాగ్రత్తలు ఆ పాత్రకి వన్నెలు చెప్పాయి. జమున ఆ పాత్రను పోషించిన తీరు ఆమె నటనకి గీటురాయి, చిత్రానికి జీవనాడి అయింది. హరనాథ్ పాత్రోచితమైన నటన చిత్రానికి ప్రాణం. ఉన్నతాదర్శంగల చిత్రంగనుక, నటీనటులంతా సమస్థాయిలో నటించారు. గుమ్మడి నటన, పండరీబాయి నటన మాత మధురంగా వుండడమే కాకుండా, చిత్రానికి శోభాయమానంగా నిలిచింది. రావికొండలరావు పాత్రం చిత్రాన్ని అద్భుతంగా నడిపించింది. చలం, రమాప్రభలని ఒక రీతిగా చూస్తే ఎక్కిట్టున్నా వుంటుంకి సరైనవి. మిక్కిలినేని, ఛాయాదేవి మధ్య సంబంధాలు వుంది. ముచ్చటైన జీవితాని ప్రేక్షకుల్ని బాగా ఆలరిస్తుంది.

అనవసరమైన గృహ్యాలు, తదితర అవలంబాలు లేకుండా సహజంగా చిత్రించిన చిత్రం పాలమనసులు. ఏ కోణం నుంచి చూసిన ఉన్నత పరిమాణంలో కనిపిస్తుంది. సంగీత సాహిత్యం పొందిన సత్యం మెప్పుకోలును తెచ్చుకుంటారు. ''ప్రణయ కిరణాలలో'', ''మనిషి అన్నవాడు'' మంచి పాటలు. అన్నిటి కంటే మధురమైన పాట ''పాల వంక కోసరో'' పల్లవిలో ఉన్నంత గొప్ప సాహిత్యం—చరణాల్లో కనిపించదు. దాని హిందీ కాపీ అయినా అది ఎంతో మధురంగా వుండడం ఒక ప్రత్యేకత!

యస్.యస్.ఆర్. శర్మ దర్శకత్వపు నిలువలు ప్రతి సన్నివేశంలోను అద్దంలా మెరిశాయి.

''పాలమనసులు''లో జమున, హరనాథ్.

కీ॥శే॥ శ్రీశ్రీ కథకి పాలగుమ్మి పద్మరాజు మాటలు రాశారు. పాటలు సి. నారాయణ రెడ్డి, ఆత్రేయ. ఛాయా: ప్రసాద్, కళ: చలం, కూర్పు: పి.వి. హాజీర్యం, సహాయ దర్శకుడు: కర్నూల్ గోపాలకృష్ణ, నిర్మాత: వై.వి. రావు.

ఈ చిత్ర పరిశ్రమని అధ్యయనం చేసిన సదస్సులో పాలమనసులు సినిమాకి సహకారం అందించడానికి సిఫారసులు చేసిన ఎన్. భావనారాయణ కృషి ప్రశంసనీయం.

వేణూ ఫిలిమ్స్ ద్వారా సమర్పించ బడే ''వస్తాడే మా బాబు'' సాంఘిక చిత్రానికి స్క్రిప్టు పర్యు జరుగుతున్నది. కథ: టి. జి. కె. రాఘవ. రచయిత్రి శ్రీమతి ద్విపాదుల విశాలాక్షి సంభాషణలు రాస్తున్నారు. సంగీతం: పుంటసాల వెంకటేశ్వరరావు, ఛాయా దర్శకత్వం: రామ్‌చౌదరి. కె. యస్. యస్ మూర్తి మొదటి సారిగా దర్శకత్వం వహిస్తున్నారు. వారే కథను కూడా నిర్వహిస్తారు. సోలంకపు కేశవులు చౌదరి నిర్మించే యీ చిత్రం త్వరలో సెట్స్ మీదకు వెళ్ళబోతున్నది.

భార్య

భర్తను ప్రత్యక్ష దైవంగా ఎంచుకునే భారత నారిపై విడాకుల చట్టం ఎలాంటి ప్రభావం చూపించలేదని నిరూపిస్తూ ''భార్యని బాధలు పెట్టే భర్తలు అంతకు అంతా అనుభవించి తీర్తారు''అనే పాత కాలపు నీతిని బోధించే తాజా సాంఘిక చిత్రం కామెడీ ఫిలిమ్స్ వారి 'భార్య'.

రంగూన్‌నుంచి వచ్చిన ఇద్దరు కొడుకుల (వాసు, వేణు) తల్లి, ధర్మయ్య అనే ఇద్దరు కూతుళ్ళ (శాంత, రాధ) తండ్రి ఇంటిలో కాలు పెడతారు. ఆ ధర్మయ్య ధర్మగుణంలో పెద్దయింటి వార్లవుతారు. వాసుకి ఆడ వాళ్ళంటే అమితమైన మోజు. అమోజును శాంతమీద బరపి సాంతం చేసుకుంటాడు. వేణుకూడా రాధతో పంతాలు పోయి ప్రేమిస్తాడు! ఇద్దరమ్మాయిలకీ ముడి పడిపోతుంది. వాసు శాంతని రాచిరంపాన పెడుతూ పనితా మీరం చేస్తుంటాడు. అత

'దోపిడి దొంగలు' లో జయలలిత

నోచిలక (విజయలలిత) దొరుకుతుంది. ఆ చిలకతో కులుకుతూ శాంతని నిర్లక్ష్యం చేస్తాడు. అతనికి సాయం రాజబాబు బరదు. విడాకులకి నోటీసు యిస్తాడు. ప్రత్యక్ష శైవాన్ని నమ్ముకున్న శాంత నరకంలో పడి పోతుంది. వాసు మళ్ళీ పెళ్ళి చేసుకునే క్షణం మాక్సు సీనులో బిగువైన పూవి పిండ్లా విడిపోతుంది. శాంత తప్పురాసు కాల్చుకున్న (ఆ ప్రయత్నం విఫలం చేయడానికి చాలా ఆస్కారం వుంది!) అనే పాతివ్రత్య ప్రభావం వల్ల చిత్రం సుఖాంతాన్ని పూరుకుంటుంది.

నిరికథల్ని ప్రజలు పోషిస్తూనే నిర్మాతల ఆర్థికబలం గొప్పది. చిత్రం ఫుటర్‌పర్ పడు వింతే నేడగాను, కట్టుబట్టుగాను తారా స్థాయి సంపుకుంటుంది. ఎప్పుడు చిగురుగా వుండడం అనుపమమే ఆర్థోట్రిని

''ప్రమ్మచారి''లో నాగేశ్వరరావు, జయలలిత.

అవీ - ఇవీ - అన్నీ

పద్మశ్రీ పద్దన్న శాంతారాం

పద్మశ్రీ పద్మన్న హిందీ నిర్మాత 'శాంతారాం' అయిన గారాలను ఒక ఇంటర్వ్యూలో యిలా వివరించారు:

''నేను అయిన అయిన'' అన్నా వారు. 'ఎందుకు అనరు?' అన్న ప్రశ్నకు. 'ఏమను కుంటు ఎవరి నేను నా తారలకు 'పద్మశ్రీ' యిస్తాను—ఇచ్చేటప్పుడు నేనూ దాన్ని మీద యిస్తాను. నా చిత్రాలు నేను పాశ్చాత్య చిత్రం నమూనాని కాపీ కొట్టను. మీరు—నేను జాతీయవాది, ఛాందసుణ్ణి మాత్రమేనని, ప్రగతి అనబడే జాతివాణ్ణి కాదు. కాబట్టి నేను పద్మశ్రీకి కాలేను.''

పద్మశ్రీ శంకర్ జైకిషన్

ఎన్నో సినిమాలకు 'ప్రాణం' పోసిన సంగీత రథ సారథులు శంకర్, జైకిషన్‌లకు పద్మశ్రీలు యిస్తాయని రావడం ఎంత ముదా మహిమా యింతవరకు రాకపోవడం అంత ఆశ్చర్యం.

'శంకర్ జైకిషన్'లకు బర్సాత్ నుంచి లభజయంలేదు. రాజకపూర్‌కి 'సంగమ్' దాకా ఆ యిద్దరూ చేసిన సేవ సేవలు అతనికే గాక ప్రేక్షక కోటికి వీనులవిందై మిగిలి పోయింది.

ఈ యిద్దరూ సంగీతం చేసిన చిత్రాలకు మీ పాటలే మొదటి శ్రీరామ రక్షలు—

''తల్లి ప్రేమ''లో రామారావు, సావిత్రి.

మాలాసిన్హా పెళ్ళి

సినిమా తార మాలాసిన్హా తనలో నేపాలీ చిత్రంలో కథానాయకునిగా నటించినప్పుడు అతన్ని ప్రేమించింది. అతను అప్పుడు కస్టమ్స్ అధికారి. నేపాలీ బ్రాహ్మణ వంశానికి చెందిన సి.పి. రామానీతో ఆమె తన వివాహం పొయినేదాని నిర్ణయించు కున్నది. మాలా సిన్హా క్రైస్తవ మతస్థుని కుమార్తె. పిరియులకి తల్లిదండ్రుల అనుమతి మీద లూ నెం 17న వివాహం బొంబాయిలోని మాలాసిన్హా యింటో అయింది.

అశోక్‌కుమార్ కొడుకు జీతం 50 రూపాయలు

నిత్యనూతనసుందరుడుగా తారలని 30సంవత్సరాలుగా అనిపించుకుంటున్న అశోక్‌కుమార్ ఇప్పటి చిత్రాలలో అదేరీతినటిస్తున్నాడు.అతనికు మారుడు అరూప్‌ను ఏదో విధంగా పైకి తీసుకుని రావాలని—అతని ప్రయత్నం మొదట తారావథంలోకి అరూప్‌ను తీసుకొని రావాలని ప్రయత్నం చేశాడు. కానిఆ చిత్రం అపజయం పాలయింది. దాంతో కొడుకుని డైరెక్టరుగా చేయాలనుకున్నాడు. ప్రయత్నం చేశాడుకాని—అతనికి దర్శకునికి పొందవలసిన వాసిక, సిగ్రహమూ అలవడినట్టు లేదు— ''నేను ఒక ఫ్యాక్టరీ యజమానినౌతాను''అని తండ్రికి కొడుకు తన అభిమతాన్ని తెలియ జెప్పాడు.

వెంటనే అశోక్‌కుమార్‌కొడుకునుమద్రాసు లోని ఒకస్కూలు, నట్లు, మేకులతయారు చేసే కంపెనీకి పంపేశాడు. యజమానిగా కాదు, 50 రూపాయల జీతం మీద కార్మికునిగా.

అశోక్‌కుమార్ ప్రస్తుతం ఆస్త్మాతో బాధపడుతున్నాడు. అతని నటన మాత్రం దేనితోను బాధపడటం లేదు. ఆతనికి వయస్సుతో కూడా!



''భార్య''లో విజయలలిత.

యిక్కడ ఒక కొత్త మలుపు తిరుగుతుంది.

సంపాదించిపెట్టే దిక్కులేక, తాను చేస్తానని నోరు తెరిచి కనబడిన ప్రతివాళ్లను అడిగినా పని దొరకక, యింట్లో సామాను అమ్మజాపిన అమ్ముడు పోక, డబ్బులేక, తిండిలేక, పిల్లల ఆక్రందనాలకు ఏమిచేయాలో తెలియక, దిక్కుతోచక గోపాల్ భార్య శారద అలమటించి విలవిలిస్తున్న సమయంలో ఆ కుటుంబపు హితైషి ఒక సలహా యిస్తాడు—శారదను పునర్వివాహం చేసుకోమని! దానికి తగ్గట్టుగానే విజయ్‌బాబు లోగడ శారదపై తనకు గల ప్రేమను పురస్కరించుకుని తనను వివాహం చేసుకొమ్మని కోరతాడు.

పిల్లల దైన్యావస్థ చూడలేని శారద అసహాయ స్థితిలో విజయబాబును పునర్వివాహం చేసుకొనటానికి అంగీకరిస్తుంది. వివాహంజరిగి పోతుంది.

అయితే పోడ ప్రమాదంలో చిక్కుకొన్న గోపాల్ చనిపోలేదు. మతిలేకుండ స్థితిలో బతికి బయట పడతాడు. చాలా సంవత్సరాలు గడిచి పోతాయి. చిన్నప్పుడు తాను పాడిన పాటను పిన్న పనులలో గత జీవిత స్మృతి వచ్చి గోపాలు పరిగెత్తుకొస్తాడు. అన్నీ తెలుసుకొని నిర్ఘాంతపోతాడు. పిల్లలు తనను గుర్తుపట్టరు.

చాన్స్ సంఘటనల అనంతరం సన్నివేశాలు మీసాలు పెరిగి పిచ్చివాడిలాగా తన్నా యిన్నట్టి, తమ తండ్రి అని తల్లిద్వారా పిల్లలు తెలుసుకుంటారు. అప్పటికే గోపాల్‌ను గుర్తుపట్టిన విజయ్‌బాబు అతడిని హత్య చేయటానికి సిద్ధపడుతాడు. పిల్లలు వచ్చి అడుకొని తమ తండ్రిని రక్షించుకొంటారు. విజయ్‌బాబు చచ్చి పోతాడు. గోపాల్ కుటుంబం తిరిగి ఒక చోట చేరుతుంది.

ఇదీ సన్నివేశంగా తక్కిన కథ. ఇందులో ముఖ్య ముఖ్య పాత్రలు, పిల్లలున్న భారతల్రీ, పిల్లలు ప్రేమం లోనుండి అయినా రెండవ పెళ్ళి చేయవచ్చునా అన్నదే.

నిజానికి పెళ్ళాడినవీ, పెళ్ళాడకుండా వచ్చినవీ ''ఎవ్ ఎవ్ బిఫోర్ అండ్'' అన్న పాట ఉన్నది. అట్టే స్టార్ స్టారేతర్ నటన తక్కువగా ఉంది. గోపాల్ పాత్రలో భారత్ భూషణ్ చిత్రాన్ని నడిపాడు.

రాజశ్రీ పిక్చర్స్ ద్వారా యీ చిత్రం త్వరలో ఆంధ్రలో విడుదల కానున్నది.

—మూర్తి.

దక్షిణాది హిందీ చిత్రాలకు ప్రత్యేక పంపిణీ సంస్థ

భారత దేశంలోని ప్రధాన నగరాలైన ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మున్నగునగరాలలో దక్షిణాదిన తయారయ్యే హిందీ చిత్రాలను విడుదల చేసేటందుకు—ఏకైక పంపిణీ సంస్థ (సింగిల్ కంజైన్)ను ఏర్పాటు చేసుకోవాలని దక్షిణాది నుంచి హిందీ చిత్రాలు

'అందంకోసం పంజం'లో కాంచన.

చేస్తున్న దక్షిణాది నిర్మాతలు అను కుంటున్నారు.

ఈ మూడు నగరాలలోను దక్షిణాది హిందీ నిర్మాతల తమ సొంత పంపిణీ సంస్థలు ప్రారంభించాలను కుంటున్నారు. తమ హిందీ చిత్రాలకు ఉత్తరాదిన యేర్పడ్డ అనేక చిక్కుల దృష్ట్యా వీరు యీ నిర్ణయం తీసుకున్నారు. ఇట్లా నిర్ణయించు కున్న వారిలో శ్రీ సూతా, శ్రీ నాగిరెడ్డి, శ్రీ వి. వి. వెయ్యుస్సన్, శ్రీ ఎల్. శ్రీనివాసన్, శ్రీ ఎ. ఫీమసింగ్, శ్రీ సి.వి. శ్రీధర్ మొదలైన వారున్నారు. వివరాలిచ్చా లూపాందం. తున్నాయి. అయితే యీ సంస్థ యొక్క పంపిణీ కేవలం హిందీ చిత్రాలకు మాత్రమే పరిమితమై వుంటుంది. దీని కార్యాలయాలు ఎస్. జి. యం. పారమౌంట్ లాంటి విదేశీ సంస్థల కార్యాలయాల మాదిరిలో నడుస్తాయి.

•

గ్రీకుభాషలో సోఫోక్లీస్ రాసిన అద్భుతమైన ట్రాజిడీ, ''వోయిడిపస్‌దికింగ్'' నాటకాన్ని గ్రీసు దేశంలోనే యిప్పుడు చిత్రంగా నిర్మిస్తున్నారు. ఆర్టినియా సరి హద్దులలో యీ చిత్రం షూటింగు జరుగు తున్నది. ఇందులోని కథ జనాహ్లాదకరం సదారకమైనది. నటిస్తున్న నటీనటులు హేమా హేమీలు, క్రిస్టోఫర్‌ప్లమ్మర్, రిచర్డ్‌జాన్సన్ ఆర్సాన్‌వెల్స్, లర్సిపామర్‌లు నటిస్తున్నారు.

ముద్దు పాప

శ్రీజా ప్రొడక్షన్స్‌వారి ''ముద్దుపాప'' త్వరలోనిడుదలకాబోతున్నది. మానవుడు దేవుడిని పరిస్తాడనే ఈ సాంఘిక చిత్రంలో రంగారావు, సరిత, జానకి, సూర్యకళ, జేదిరాణి ముఖ్య పాత్రలలో కనిపిస్తారు. పాటలు, పాటలు: ఆరుద్ర, మాటలు: శ్రీహరిరావు, సంగీతం: టి. వి. రాజు, సినిమాటోగ్రఫీ, సహకారి, దర్శకత్వం: కె. యస్. గోపాలకృష్ణ.

తక్‌దీర్

గోవాలోని ఒక గ్రామంలో గోపాల్ అనే తరం నమ్మలా జీవితం సాగిస్తున్న దిగువ మధ్యతరగతి ఉపాధ్యాయుడు. అతను, భార్య ముగ్గురు పిల్లలూ ఉన్నంతలోనే గుట్టుగా జీవితం సాగిస్తుంటారు.

కేవలం ఆర్థిక తారతమ్యాలు పెట్టిన యింటిని కలిపివుంచుకొనటానికై ధనిక మిత్రుడు విజయ్‌బాబు యిచ్చిన డబ్బు తీసుకొంటాడు. విజయ్‌బాబు దురుద్దేశ్యంతో ఆ డబ్బు యిచ్చాడన్న విషయం పాపం గోపాల్‌కు తెలీదు.

ఆర్థిక యిబ్బందులు గట్టెక్కుటానికై గోపాల్ ఒక నాటకంలో నాకాటి మనుకుతాడు. ఆ నాటకంలోకి కుక్కోవటం,సదివిమ్ముకుంటూ మాటిగి పోవటం, బరికి బయటపడిన వాళ్ళ పేళ్ళ జాబితాలో గోపాల్‌కు లేక పోవటం పుచ్చెడు దుఃఖం గోపాల్ భార్య శారదపై పడటం అంతా చకచకా సాగిపోతుంది.

[illegible] ''తక్‌దీర్'' కథ

''లిక్కి శంకరయ్య''లో జయలలిత, రామారావు.

అకాల మరణం ఎందుకు? చిరకాలం జీవించండి!

మీరు బలహీనత, కీళ్లనొప్పులు, నరాలదౌర్బల్యం, రక్తహీనతతో బాధపడుతున్నారా? శరీర పాటవం పోగొట్టుకున్నారా? బరువు తగ్గిపోతున్నట్లు, అతి అలసట, మానసికంగా అలసిపోయినట్లు, దించుకు పోయిన కళ్లు, ముడతలు పడ్డ ముఖం, పాలిపోయిన వర్ణంతో నగం చనిపోయినట్లు, నగం జీవించియున్నట్లు మీకు అనుపిస్తున్నదా? శీఘ్రంగా వయస్సు పైబడుతున్నదా? జుట్టు తెల్లబడుతున్నదా? మీరు అజీర్ణం మలబద్ధం, నిద్రలేమితో బాధపడుతూ యవ్వనపు చైతన్యం, చురుకు కోల్పోయి యుండవచ్చు.

అయితే జీవితంతో అటలాడి మీ ఆరోగ్యాన్ని ఉపేక్షచెయ్యకండి. "నుదిర్ల జీవితము యొక్క రహస్యము" అనే సవివరమైన ఉచితపుస్త కానికి వెంటనే వ్రాయండి. ఇది మీకు తోడ్పడి మీ ఆనారోగ్యాల నన్నిటిని వదిల్చి నిర్దుష్టమైన ఆరోగ్య జీవితాన్ని తిరిగి పొందటానికి, పూర్వీకులవలె నిండు జవసత్వాలను, చైతన్యాన్ని పొందేందుకు మీకు దారిచూపుతుంది. నేడే వ్రాయండి.

BARRYS RESEARCH LABORATORIES (P.M) Post Box No. 483, CALCUTTA-1

VOLTAS

ప్రకటన

మెసర్స్ శ్రీరామ కార్పొరేషన్,
ఏలూరు రోడ్, పోస్టు బాక్స్ నెం. 303,
విజయవాడ – 2.

Crystal

క్రిస్టల్ రూమ్ ఎయిర్ కండిషనర్స్
మరియు

Tushar

తుషార్ వాటర్ కూలర్స్‌ను
అమ్మి, సర్వీస్ నిదుపాయమును
కృష్ణ, గుంటూరు మరియు
పశ్చిమ గోదావరి జిల్లాలలో
మీకు ఇచ్చేందుకు ఇప్పుడు
ఏర్పాటు చేయబడినది.

వాల్టాస్ లిమిటెడ్

'నేటి భారతదేశము'

వ్యాస రచన పోటీ

మొదటి బహుమతి	రెండవ బహుమతి	మూడవ బహుమతి
రు 300 .	రు. 200	రు. 100
(సగము మొత్తము పుస్తక రూపములో)	(సగము మొత్తము పుస్తక రూపములో)	(సగము మొత్తము పుస్తక రూపములో)

మరియు ఒక్కొక్కటి రు25 వంతున 10కన్సోలేషన్ బహుమతులు

పాఠశాల విద్యార్థులందరూ పాల్గొనవచ్చును

మద్రాసులోని భారత, అంతర్జాతీయ పారిశ్రామిక, వాణిజ్య ప్రదర్శనలోని డైరెక్టరేట్ ఆఫ్ అడ్వర్టైజింగ్ అండ్ విజువల్ పబ్లిసిటీ వారి ''నేటి భారత దేశము'' శాలయందు వివరించినట్లు ''నేటి భారత దేశము'' అనే విషయంపై ఇంగ్లీషు లేక తమిళంలో సుమారు 500 పదములలో కూడిన వ్యాసము వ్రాయవలెను.

పోటీ ముగిసిన తేదీ 11. మార్చి 1968

వివరములకు భారత అంతర్జాతీయ ప్రదర్శనలో 'నేటి భారత దేశము' శాలకు దయచేసి విచారించండి. ఫోన్ : 66321

డైరెక్టరేట్ ఆఫ్ అడ్వర్టయిజింగ్
అండ్ విజువల్ పబ్లిసిటీ
(భారత ప్రభుత్వము)

davp-67/48



రాష్ట్రవ్యాపితగా బ్యాంకు ఉద్యోగుల నిరసన ప్రదర్శన

సామాజిక కంట్రోలు బిల్లుకు నిరసన

హైదరాబాదు, ఫిబ్రవరి 22 : బ్యాంకుల సామాజిక అదుపుబిల్లులోని కొన్ని సెక్షన్లను నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో నిన్న వివిధచోట్ల బ్యాంకు ఉద్యోగులు ప్రదర్శనలు జరిపారు. ఆ బిల్లు ట్రేడ్‌యూనియన్ కార్యకలాపాలకు పరిమితం చేస్తున్నందున ఉద్యోగులు ప్రదర్శనలుచేశారు.

బ్యాంకు ఉద్యోగులు వివిధ జిల్లాలలో పూరేగింపులు, బహిరంగసభలు జరిపారు. ట్రేడు యూనియన్ ప్రాథమిక హక్కులపై ఆంక్షలు ఉపసంహరించాలని, బ్యాంకులను వెంటనే జాతీయం చేయాలని కోరారు.

హైదరాబాదులో జరిగిన ఒక బహిరంగ సభలో ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు డాక్టర్ రాజబహదూర్ గౌడ్ మాట్లాడుతూ అఖిల భారత బ్యాంకు ఉద్యోగులసంఘం పిలుపుననుసరించి ఫిబ్రవరి 28 వ తేదీన రాష్ట్రమంతటా లాంఛనపు సమ్మె జరుగుతుందని ప్రకటించారు.

కాకినాడలో

కాకినాడ, ఫిబ్రవరి 22: బ్యాంకులపై సామాజిక అదుపు తీసికొనివచ్చే చేరుతో పార్లమెంటులో తీసుకురానున్న బ్యాంకింగ్ శాసనాల (సవరణ) బిల్లులోని కార్మిక వ్యతిరేక అంశాలను నిరసనగా, నిన్న సాయంకాలం ఇక్కడి బ్యాంకుల ఉద్యోగులందరూ నినాదాలు చేస్తూ పూరేగింపు ప్రదర్శన జరిపారు.

నినాదాలు వ్రాసిన అట్టలు ధరించి ఉద్యోగులు పూరేగింపు సాగించారు.

బిల్లులోని 36 ఎ, డి సెక్షన్ రద్దు చేయాలని వారు కోరారు.

ప్రయివేటు బ్యాంకులన్నిటినీ, అక్షణమే జాతీయం చెయాలని కూడా ప్రదర్శకులు కోరారు.

ఈ నెల 28 వ తేదీన లాంఛనప్రాయంగా సమ్మె జరుపుటకు కూడా నిర్ణయించబడింది.

గుడివాడలో

గుడివాడ, ఫిబ్రవరి 22: బ్యాంకుల సామాజిక అదుపు బిల్లులోని 36 వ క్లాజు ను నిరసిస్తూ నిన్న ఛ్రుడ నాల్లు బ్యాంకులకు చెందిన 100 మంది ఉద్యోగులు ప్రదర్శనలు జరిపారు. ఆ బిల్లులోని సంబంధిత బ్యాంకు ఉద్యోగుల ప్రాథమిక హక్కులను హరించివేస్తుందని ఈ నిరసన తెల్పారు. రెండు బ్యాంకుల ముందు ప్రదర్శన జరిపారు. సంగిలిన బ్యాంకులవద్ద కూడా ఇదే విధంగా ప్రదర్శనలు జరిపాలని సంకల్పించారు. (స్వ. వి.)

రాజమండ్రి విద్యార్థుల ఆందోళన విరమణ

రాజమండ్రి, ఫిబ్రవరి 22 : హిందీ వ్యతిరేక ఆందోళనను పురస్కరించుకొని గత 50 రోజులుగా తరగతులకు గైర్ హాజరైన స్థానిక కళాశాలలు, ఉన్నత పాఠశాలల విద్యార్థులు నిన్న తిరిగి తరగతులకు హాజరయ్యారు.

విద్యార్థులు నిన్న సమ్మె కొనసాగింపుపై వోటింగ్ తీసుకున్నారు. అందులో నాలుగింట మూడువంతులు మంది ఆందోళన విరమణకు సుముఖంగా వోటు వేసినట్లు తెలుస్తున్నది.

అమలాపురం, ఫిబ్రవరి 22: హిందీ వ్యతిరేక ఆందోళన అనంతరం ఇక్కడ పాఠశాలలు తిరిగి తెరిచారు. ఉన్నతపాఠశాల విద్యార్థులు యథా విధిగా తరగతులకు హాజరవుతున్నారు. స్థానిక కె. ఓ. ఆర్. కళాశాల విద్యార్థులు 19 వ తేదీనుంచి తరగతులకు హాజరవుతున్నారు. (స్వ.వి.)

లెవీధాన్యం ఇవ్వని రైతులపై చర్య

ఆకివీడు, ఫిబ్రవరి 20 : భీమవరం అసిస్టెంటు గ్రెయిన్ పర్చేజింగ్ ఆఫీసర్ శ్రీ అడ్డాల మాధవరావు, జి. పి. ఎ. శ్రీ పి. వెంకటేశ్వరరావు, సివిల్ సప్లై సిబ్బంది కలసి భీమవరం తాలూకాలోని గరగర్రు, కోలమూరు, పీరవారం, తోలేరు, భీమవరం మొదలగు గ్రామాలలోని ఇరువది ధాన్యం గాదెలను సీలువేశారు.

సుమారు 2 వేల ధాన్యం బస్తాలు రిక్విజిషన్ చేశారు. లెవీ ఇచ్చి, ప్రభుత్వమునకు తెలియపర్చకుండా అధిక నిల్వ చేసిన రైతుల వద్ద నుండి ధాన్యంస్వాధీనపరచుకొనుచున్నారు.

ఈ తాలూకాలో "లెవీ" ధాన్యం సేకరణ చురుకుగా సాగుచున్నది. ప్రభుత్వ ఉత్తర్వులను వ్యతిరేకించి "లెవీ" ధాన్యంఇవ్వని అరుసురైతులపై కేసుపెట్టి భీమవరం కోర్టుకు దాఖలు చేశారు. ఈ విషయాన్ని మా విలేఖరికి స్థానిక సివిల్ సప్లై ఆఫీసర్ శ్రీ పి. ఇశ్రాయేలు రాజు తెలియ జేసిరి.

రాష్ట్రంలో ఇంజనీర్ల వైద్యుల తొలగింపు

మండలిలో ప్రభుత్వంపై వి. పి. రాఘవాచారి విమర్శ

హైదరాబాద్, ఫిబ్రవరి : 21— ఇంజనీర్లు, వైద్యులు సహా అనేక వేలమంది యువతీ యువకులను పనులనుంచి తొలగించి రాష్ట్రప్రభుత్వం పోయినేడాది లోటుపూడ్చు కున్నదని 68—69 వార్షిక బడ్జెట్‌పై చర్చను మండలిలో ప్రారంభిస్తూ గతరాత్రి శ్రీ వి. పి. రాఘవాచారి ప్రభుత్వాన్ని ఆరోపించారు.

ఆయన ప్రభుత్వం జారీచేస్తున్న బుణాలకుగాను ఏటారాజడి పెరుగుతూనేవున్నదని అన్నారు. 67—68 లో యీ బుణ సేకరణ 593—91 కోట్లు అంటే 68—69లో యిది 600.44 కానున్నది.

కేంద్రానికి రాష్ట్రం యివ్వవలసిన బుణాల మొత్తం 489 కోట్ల రూపాయలు. పోతే ప్రభుత్వం ప్రజాసంస్థలకు యిచ్చిన బుణాలను వసూలు చేయలేకపోతున్నది. 200 కోట్లదాకా వసూలు చేయవలసివున్నది. దీనికి కారణం అధికారంలో వున్నవారికి బుణాలందుకున్నవారికి గల సంబంధబాంధవ్యమే.

ఆయన ప్రస్తావించిన అనేక యితర అంశాలలో ఫిబ్రవరి 1 వ తేదీన ప్రభుత్వోద్యోగులకు జీతాలు నిలుపుదల వున్నది. ఇది రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా చేసిన పనికాదు చట్ట విరుద్ధమైన పనికూడా అని ఆయన అన్నారు. ఈ సమస్యను ప్రధాన కార్యదర్శికి వదిలివేయకుండా, ముఖ్యమంత్రి తీసుకొని వుండవలసింది." అధ్యాపకుల జీతాల విషయంలో కొఠారీసంఘం సిఫార్సులను లోపభూయిష్టంగా అమలుచేయాలని ఆయన కోరారు. ఈ సమయంలోనే ఆయన విద్యామంత్రి నిర్లక్ష్యం మూలంగానే రాష్ట్రంలో అన్ని సంస్థలలోను స్థాయి పడిపోతున్నదని నిశితంగా విమర్శించారు.

ముఖ్యమంత్రి ఈ విషయాన్ని గట్టిగా పరిశీలించి అవసరమైతే శ్రీ రాఘవులును అ పదవినుంచి తొలగించవలసినదిగా అన్నారు. తెలంగాణాలోని మిగులనిధులను పోగుపాయకు పల్లించాలని ఆయన అన్నారు.

ఆకాశవాణిలో తెలుగు కార్యక్రమాలకు చేయబోయిన సమయాన్ని 210 నిమిషాలనుంచి 125 నిమిషాలకు తగ్గించివేయబడ్డంయలకు ఆయన నివారించారు. అధ్యక్షస్థానంలోవున్న డిప్యూటిచైర్మన్ అనంతం "యీ తగ్గించబడిన సమయాన్ని వేరేకార్యక్రమంతో భర్తీ చేస్తున్నారా? అని అడిగారు. లేదని ప్రతిపక్ష నాయకుడు సమాధానం చెప్పారు.

విద్యార్థులలో శాంతిని నెలకొల్పమని ముఖ్యమంత్రి చేయవలసిందని ఆయన అన్నారు.

కేంద్రం రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపనపై అనుసరిస్తున్న విధానాన్ని శ్రీ ఆప్పికట్ల జోసఫ్ (కాంగ్రెసు) విమర్శించారు.

"మెరీన్ యింజనీరింగ్ టెక్నాలజీ"నిపెంపొందించివుంటే యెంతోమంది యింజనీర్లు యివాళ నిరాధారులై పోయివుండేవారు కారు అని శ్రీ ఎన్. సోమయాజులు (ఇండి) అన్నారు. అంతేకాదు కేంద్రం రాష్ట్రంలో పెట్టిన పరిశ్రమలలో ఏ కీలకస్థానంలోను ఆంధ్రులు లేకపోవడాన్ని ఆయన ఎత్తిచూపారు.

విశాఖపట్నంలో డాల్ఫిన్ హౌస్ ప్రాంతంలో నైజాం నవాబుకు ఒక టూరిస్టు హోటలు కట్టేటందుకు జాగా మంజూరు చేయాలన్న నిర్ణయాన్ని మార్చుకోమని, అట్టి జాగాను ఒక ప్రయివేటు వ్యక్తికి మంజూరు చేయరాదని ఆ ప్రాంతం నౌకాదళానికి అతి కీలకమైనది కనుక యిట్టి హోటలునుంచి ఎదురైనా మొత్తం ప్రాంతం వివరాలను తెలుసుకోడానికి స్పీక్యులర్ ఒక్కదానితో అవకాశం వుంటుంది అని శ్రీ సోమయాజులు వివరించారు.

కాంగ్రెసుకు చెందిన శ్రీ సి.హెచ్. నాగభూషణం మద్యనిషేధాన్ని ఎత్తివేయాలని కోరారు. రాయిదుర్గానికి మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు.

—:o:—

27 లక్షల నిరుద్యోగులు

1967 జూన్ చివరకు దేశంలో పరిస్థితి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:— దేశంలోని ఉద్యోగ సాధన కేంద్రాలలో 1967 జూన్ ఆఖరుకు పేర్కు రిజిస్టరు చేయించుకున్న వారి సంఖ్య 27 లక్షల 15 వేలుగా ఉంది. వారిలో 110 వేల మందికి పైగా పట్టభద్రులు. వారిలో పోస్టు గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ 4911, మెడికల్ 572, ఇతరులు 104866 మంది ఉన్నారు.

మిగిలిన వారిలో మెట్రిక్యులేటు 6,81,005, హయ్యర్ సెకండరీ, ఇంటర్ విద్యార్హతలు కలవారు 2,11,294 మంది ఉన్నారు.

ఏజెంట్లు కావలెను

క్రింది జిల్లాలలో ఆంధ్రపత్రిక దినపత్రిక, సచిత్ర వారపత్రిక మరియు భారతులను వారి స్వంత బాధ్యతపై క్రయించుటకు న్యూస్ వెండర్సు కావలెను.

ప్రాంతం		జిల్లా
జడేండు పోలవరం	—	తూర్పు గోదావరి
ఆల్లవరం	—	"
కామవరపుకోట	—	పశ్చిమ గోదావరి
కొప్పాక	—	"

మేనేజర్ ఆంధ్రపత్రిక

కృతజ్ఞతాభివందనాలు

ఫిబ్రవరి 17 వతేదీ విజయవాడకనకదుర్గా గార్డెన్స్‌లో చిరంజీవి ఉప్పలపాటి ప్రసాదరావు సౌభాగ్యవతి సుశీలాదేవి [వాణి] కి జరిగిన వివాహ మహోత్సవమునకు విచ్చేసిన పెద్దలకు, బంధు మిత్రులకు అందరికీ ఇదే మా కృతజ్ఞతాభివందనములు.

ఇట్లు

పోలవరపు రామచంద్రరావు & పోతుమర్తి కృష్ణమూర్తి



మద్రాసు జంతు ప్రదర్శన శాల

(నెహ్రూ స్టేడియం వెనుక)

అనేక భయంకరమైన

అడవి మృగాలను చూచేందుకు

మీరు కుటుంబముతో ఈ రోజే విజయంచేయండి.

వేళలు :— ఉ. 8—30 నుండి సా. 5—30 గంటల వరకు

ముఖ్యగమనిక : ఉ. 9 నుండి 11 గం. వరకు జంతువులు ఆహారం భుజించువేళ

శ్రీ ఎమ్. సి. మాణిక్యం చెట్టియార్,

కొలుదారు, జంతు ప్రదర్శనశాల.

రేపే విడుదల!

100% వినోదభరిత చిత్రం....

మ్యాట్నీనో ప్రారంభం!

ఈదిగువ కేంద్రాలలో చూడండి!

విజయవాడ-ఈశ్వరమహాల్లో

హైదరాబాద్-అప్సర	సికిందరాబాద్-అలంకార్
తెనాలి-గెయిటీ	గుంటూరు-వెంకటేశ్వర
భీమవరం-మారుతీ	కాకినాడ-విజయ్
రాజమండ్రి-శ్యామల	గుడివాడ-గౌరీశంకర్
కడప-రౌనక్	కర్నూలు-సాయిబాబా
విజయనగరం-న్యూపూర్ణా	విశాఖపట్నం-వరలక్ష్మి

సెల్లిరు-శ్రీరాం (పయిక్ కండిషన్స్)

యస్.కె.యస్. ప్రొడక్షన్స్

అనుభవించు రాజా! అనుభవించు!

నిర్మాత యస్. శేషగిరిరావు B.A.(Hons) LLT.

దర్శకత్వం: కె. బాలచందర్

సూపర్ హిట్ పిక్చర్స్ వారి

సత్యా ప్రొడక్షన్స్

పూర్ణా రిలీజ్

NAVRANG

ఆకాశవాణి

శనివారం, ఫిబ్రవరి 24

హైదరాబాద్—ఎ

405.4 మీ

ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 7.15 శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం 7.35 వాద్య సంగీతం 7.45 సూక్తిముక్తావళి.

మ. 12.00 ప్రాథమికోపాధ్యాయులకు 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 సి. సావిత్రిదేవి: గాత్రం 1.40 చిత్రసీమ 2.30 బాలానందం.

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 వ్యవసాయిక విషయాలు 7.15 నేటి కథ 7.30 చిత్రసీమ 7.45 నాటిక 8.20 వాద్య సంగీతం 8.30 చిత్రసీమ 9.30 అఖిల భారత సంగీత కార్యక్రమం 11.00 జన గణ మన.

హైదరాబాద్—బి

283 మీ

మ. 2.00 చిత్రపట్ సే 2.20 కన్నడ కార్యక్రమం 2.20 మరాఠీ కార్యక్రమం

సా. 8.00 ఎస్. ఎ. మూడ్‌కర్ : ఖయాల్ 8.30 పాశ్చాత్య సంగీతం 9.00 ఫుజల్, గీత్ 10.00 జన గణ మన.

విజయవాడ

357.1 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.10 శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం 6.45 సూక్తిముక్తావళి 6.50 బజారు సరుకు 7.15 సంగీత శిక్షణ 7.30 పాలమ్రి.

మ. 12.00 ప్రాథమికోపాధ్యాయులకు 2.30 కార్మికుల కార్యక్రమం 1.00 వాద్య బృందము

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 సంప్రదాయ సంగీతం 6.30 ఎ. వి. సుబ్బారావు: పదులు 7.15 సంభాషణలు 7.45 అబుపులు 8.00 కన్నుల 8.40 అఖిల సంగీతం 9.30 అఖిలభారత సంగీత కార్యక్రమం 11.05 జన గణ మన.

మద్రాసు—ఎ

416.7 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.45 సంగీత మృతం 7.30 గాత్రం 8.00 పదుకొండు యుగళం 9.00 పి. ఎ. [illegible] 9.15 గాత్రం 10.15 వాద్య సంగీతం 11.30 సుధాలహరి

మ. 11.30 ప్రాథమికోపాధ్యాయులకు 12.00 గాత్రం 12.30 [illegible] 1.00 సినిమా పాటలు [illegible] 1.30 వాద్యగోష్ఠి 1.45 చిత్రగీతం

సా. 5.30 [illegible] 6.00 [illegible] 6.30 వాద్య సంగీతం 6.45 చిత్రగీతం 8.00 నాటకమ్రాలు 9.30 అఖిలభారత సంగీత కార్యక్రమం 11.00 జనగణమన.



విజయవంతమైన

2 వ వారం

విజయసారథి వారి

వీరయ్యాజి

డైరెక్షన్
ఆమంచర్ల శేషగిరిరావు
నిర్మాతలు
పోలవరపు కేశవులు చౌదరి
వింగినేని లక్ష్మయ్య చౌదరి

పాటలు
సముద్రాల. కోసరాజు
ఆరుద్ర. దాశరథి. వీటూరి
మాటలు
వీటూరి
సంగీతం
ఘంటసాల
ఛాయ
జె. సత్యనారాయణ
కళ
కె. ఎస్. ఎన్. మూర్తి

డిస్ట్రిబ్యూటర్లు
ఆంధ్ర... మహాలక్ష్మి
సీడెడ్... నవభారతి
నైజాం... వాణి
మైసూర్... మహేశ్వరి